


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

సంపుటి :14 సంచిక :08 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ :మహేష్ యాదవ్ 07-01-2026 పేజీలు :12 వెల :03/-





## సోషల్ మీడియాలో విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: లోకేశ్

జనవరి 6: పల్లె వెలుగు




ఏఐ ఆధారిత డీప్ ఫేక్, అసభ్య కంటెంట్‌ను అరికట్టాలని ఏపీ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. నిర్ణీత వయస్సు వచ్చాకే.. సోషల్ మీడియాను వీక్షించేలా నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.వీఱఅఱర్‌వతీ ాశీఎవంప్ట: సోషల్ మీడియాలో విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి: లోకేశ్‌ూా వీఱఅఱర్‌వతీ ఛ్తుత్తీు ాశీఎవంప్టఅమరావతి, జనవరి 06: సోషల్ మీడియాలో విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయాలపై సద్విమర్శలు చేస్తే స్వాగతిస్తామన్నారు. మహిళలపై అసభ్యకర పోస్టులు చేసే వారిపై నిఘా పెట్టాలని పేర్కొన్నారు. మంగళవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో సోషల్ మీడియా జవాబుదారీతనం, పౌరుల రక్షణను బలోపేతం చేయడం అనే అంశంపై నిర్వహించిన మంత్రుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్దేశపూర్వక విద్వేష వ్యాఖ్యలను సహించబోమన్నారు.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఏఐ ఆధారిత డీప్ ఫేక్, అసభ్య కంటెంట్‌ను అరికట్టాలని లోకేశ్ తెలిపారు. నిర్ణీత వయస్సు వచ్చిన తర్వాతే.. సోషల్ మీడియాను వీక్షించేలా నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

## రీఎంట్రీలో ఘోరంగా విఫలమైన గిల్

జనవరి 6: పల్లె వెలుగు




భారత్ వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చాలా కాలంగా యాభై ఓవర్ల ఫార్మాట్‌లో పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. తాజాగా జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో ఘోరంగా విఫలమయ్యాడు. టీమిండియా వన్డే జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చాలా కాలంగా యాభై ఓవర్ల ఫార్మాట్‌లో పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. తాజాగా జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో కూడా అతని ఈ ఫెయిల్యూర్ కొనసాగింది. ఇవాళ పంజాబ్ తరఫున గోవాతో జరిగిన మ్యాచ్‌లో గిల్ చెప్పుకోదగ్గ స్కోరు చేయడంలో విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ 12 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. అంతేకాక విజయ హజారే ట్రోఫీలో అతడికి ఇదే తొలి మ్యాచ్ కావడం గమన్హారం.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఆస్ట్రేలియా టూర్‌లో మొదలు..శుభ్‌మన్ గిల్ గతేడాది అక్టోబరులో ఆస్ట్రేలియా పర్యటనలో చివరగా వన్డే మ్యాచ్ ఆడాడు. భారత జట్టు వన్డే సారథి హోదాలో తొలిసారి ఆసీస్ గడ్డపై అడుగుపెట్టిన గిల్.. కెప్టెన్సీ అరంగేట్రంలో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. పెర్త్ వన్డేలో 10, అడిలైడ్ వన్డేలో 9 పరుగులు మాత్రమే చేశాడు. ఇక సిడ్నీలో జరిగిన ఆఖరి వన్డేలో 24 పరుగులు చేయగలిగాడు. అనంతరం స్వదేశంలో దక్షిణాఫ్రికాతో ఇటీవల ముగిసిన వన్డేలకు గిల్ దూరమయ్యాడు. మెడనొప్పి కారణంగా సఫారీలతో మూడు వన్డేలకు దూరంగా ఉన్నాడు. అనంతరం సౌతాఫ్రికా జట్టుతో జరిగిన మూడు టీ20ల్లోనూ తన స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయాడు. ఈ క్రమంలోనే టీ20 ప్రపంచకప్-ఆడే భారత జట్టులో గిల్ స్థానం కోల్పోయాడు.

## విధి నిర్వహణలో వైఫల్యం.. సీఏక్యూఎంపై సుప్రీంకోర్టు అసహనం

జనవరి 6: పల్లె వెలుగు




ఢిల్లీ కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాలని, ముందుగా ప్రధాన కారణాలను గుర్తించి, ఆ తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని సుప్రీంకోర్టు పేర్కొంది.ాబజూతీవఎవ జశీబతీ: విధి నిర్వహణలో వైఫల్యం.. సీఏక్యూఎంపై సుప్రీంకోర్టు అసహనయాబజూతీవఎవ ఎశీబతీన్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రతపై సుప్రీంకోర్టు (ాబజూతీవఎవ జశీబతీ) కీలక వ్యాఖ్యలు చేసింది. కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్(జూూవీ) 'విధి నిర్వహణలో విఫలమైంది' అంటూ అసహనం వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్యంపై అత్యున్నత న్యాయస్థానం మంగళవారం నాడు విచారణ జరిపింది.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండి'కాలుష్యానికి ప్రధాన కారణాలు గుర్తించారా? దీనిపై పబ్లిక్ డొమైన్‌లో చాలా ఆర్టికల్స్ వచ్చాయి. నిపుణులు తమ అభిప్రాయాలు చెప్పారు. ప్రజలూ తమ అభిప్రాయాలను వెల్లడించారు. మాకు ఇంకా మెయిల్స్ వస్తూనే ఉన్నాయి' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశ రాజధానిలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి బస్సులు, ట్రక్కులు కారణమని చెప్పడం సులువేనని, అయితే వాటిని నిలిపివేస్తే ప్రజలు ఎలా ప్రయాణిస్తారని ప్రశ్నించింది.ఈ నెల 2న సమావేశం ఏర్పాటు చేశామని, తాము తీసుకుంటున్న కీలక చర్యలపై రెండు నెలల్లో వివరాలు తెలియజేస్తామని సీఏక్యూఎం కోర్టుకు తెలియజేసింది. దీనిపై కోర్టు ఘాటుగా స్పందించింది. ఇది తమకెంత మాత్రం ఆమోదయోగ్యం కాదని, సీఏక్యూఎం తమ విధుల నిర్వహణలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. కాలుష్య సమస్యపై లోతైన విశ్లేషణ చేయాలని, ముందుగా ప్రధాన కారణాలను గుర్తించి, ఆ తర్వాత దాన్ని ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనాలని పేర్కొంది. సీఏక్యూఎం రెండు వారాల్లోగా నిపుణులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి నానాటికీ దిగజారుతున్న వాయు కాలుష్యంపై తమకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. సమగ్ర నివేదికను ప్రజాక్షేత్రంలో ఉంచాలని స్పష్టం చేసింది.

## సీఎం రేవంత్‌తో గవర్నర్ సంజయ్ మల్హోత్రా మర్యాదపూర్వక భేటీ

జనవరి 6: పల్లె వెలుగు




ప్రపంచ నలుమూలల, దేశ విదేశాల్లో జరిగే పరిణామాలు, సంఘటనలు, రాజకీయ, ఆర్థిక అంశాలు, క్రీడా, వినోదానికి సంబంధించిన అప్‌డేట్స్‌ను ఎప్పటికప్పుడు ఏబీఎన్ ఆంధ్రజ్యోతి మీకు అందిస్తోంది. సమస్త సమాచారం ఒకే క్లిక్‌తో ఇక్కడ చూసేయండి..సీఎం రేవంత్‌తో గవర్నర్ సంజయ్ మల్హోత్రా మర్యాదపూర్వక భేటీూఅజవ చీవఒం సీఎం రేవంత్‌తో గవర్నర్ సంజయ్ మల్హోత్రా మర్యాదపూర్వక బోర్డు సమావేశం కోసం హైదరాబాద్ వచ్చిన సంజయ్ మల్హోత్రాతెలంగాణ ప్రభుత్వ ఆర్థిక విధానాలను ప్రశంసించిన సంజయ్ మల్హోత్రావిద్యుత్ రంగంలో సంస్కరణలు, మూడో డిస్కం ఏర్పాటుపై గవర్నర్ సంజయ్ మల్హోత్రాకు వివరించిన సీఎం రేవంత్‌రెడ్డి లోక్ సభ రేపటికి వాయిదాఉపాధిహామీ స్థానంలో జీ రామ్ జీ బిల్లుకు లోక్‌సభ ఆమోదంమహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు మార్చిన కేంద్రంవిపక్షాల నిరసనల మధ్యే బిల్లుకు ఆమోదం తెలిపిన లోక్‌సభబిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ సహా విపక్ష పార్టీలు తిరుమల శ్రీవారి ఆలయం ఎదుట తమిళ భక్తుల అత్యుత్సాహంఆలయం ఎదుట అన్నాడీఎంకే పోస్టర్లు ప్రదర్శిస్తూ వీడియోసోషల్ మీడియాలో వైరల్‌గా మారిన తమిళ భక్తుల వీడియోటీటీడీ నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు ప్రదర్శించారని ఆరోపణలు హైదరాబాద్: నాంపల్లి కోర్టుకు బాంబు బెదిరింపుమ.2గంటలకు కోర్టు పేలిపోతుందని మెయిల్ పంపిన ఆగంతకులుఅందరినీ బయటకు పంపిన పోలీసులు, బాంబ్ స్క్వాడ్ తనిఖీలు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం కీలక నిర్ణయాలు

అమరావతి, జనవరి 6: పల్లె వెలుగు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాజధాని అమరావతిలో జరిగిన ఏపీసీఆర్డీఏ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివిధ అంశాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో వీధి శూల ఉన్న 112 ప్లాట్లకు ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయింపునకు అంగీకారం తెలిపారు. రాజధానిలో భూమి లేని నిరుపేదలకు ఇచ్చే పెన్షన్లను మైనర్లు అయిన అనాథలకు వర్తింప చేయాలని ఆమోదించారు.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిరాజధాని ప్రాంతంలోని కృష్ణా నదీ తీరాన్ని మెరీనా తరహాలో అభివృద్ధి పరచాలనే ప్రతిపాదనలను ఈ సీఆర్డీఏ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వాటర్ ఫ్రంట్, జెట్టీలు, టూరిజం లీజర్ బోట్లు, ఫుడ్ ప్లాజాలు, ల్యాండ్ స్కేప్ పనులకు పీపీపీ విధానంలో చేపట్టేందుకు టెండర్లు పిలవాలని కూడా నిర్ణయించారు. ఈ రోజు ఏపీసీఆర్డీఏ 57వ సమావేశం జరిగింది.ఈ సమావేశం అనంతరం..ఈ సీఆర్డీఏ సమావేశం అనంతరం ఎంఏయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్‌తో కలిసి మంత్రి నారాయణ విలేకర్లతో మాట్లాడారు. ఏపీసీఆర్డీఏలో 754 పోస్టులకు రాటిఫికేషన్ చేశారని వివరించారు. ఈ ప్రాంతంలో తల్లిదండ్రులతోపాటు భూమి లేని ఏడుగురు మైనర్లకు పెన్షన్ ఇచ్చేందుకు ఆమోదం తెలిపారన్నారు. వాణిజ్య ప్లాట్లకు గతంలో వాస్తు వద్దన్నారు.. అయితే వాటిలో కొన్నింటిని పరిశీలించాలని కోరారని పేర్కొన్నారు. వీటితోపాటు ఇలాంటివి 112 ఉన్నాయని.. వాటిని లాటరీ పద్ధతి ద్వారా ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామన్నారు.

## పిస్తాతో ఆరోగ్యం మీ గుప్పిట్లో

### -పోషకాల గని:

జనవరి 6: పల్లె వెలుగు



పిస్తాపప్పులో ప్రొటీన్లు, పీచు పదార్థంతో పాటు మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. కీలకమైన విటమిన్లు, మినరల్స్ వీటికి 'సూపర్ ఫుడ్' పిస్తాతో ఆరోగ్యం మీ గుప్పిట్లో...పోషకాల గని: పిస్తా పప్పులో ప్రొటీన్లు, పీచు పదార్థంతో పాటు మోనో అన్ శాచురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. కీలకమైన విటమిన్లు, మినరల్స్ వీటికి 'సూపర్ ఫుడ్' హోదాను కట్ట బెట్టాయి. గుండెకు రక్షణ కవచం: శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీనివల్ల రక్తపోటు నియంత్రణలో ఉండి, గుండె జబ్బుల ముప్పు తప్పుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి వరం: పిస్తాలో ఉండే పీచు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది.దీనివల్ల అనవసరమైన చిరుతిళ్లపై వ్యామోహం తగ్గుతుంది. ఫలితంగా బరువు సులభంగా అదుపులోకి వస్తుంది.పేగు ఆరోగ్యం భద్రం: పిస్తాపప్పులు ప్రిబయాటిక్స్‌గా పనిచేస్తాయి. ఇవి మన పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియాకు ఆహారాన్ని అందించి, జీర్ణవ్యవస్థను చురుగ్గా ఉంచుతాయి.కంటి వెలుగుకు భరోసా: వయసు పెరగడం వల్ల వచ్చే కంటిచూపు సమస్యలను నివారించడంలో పిస్తా అద్భుతంగా పనిచేస్తుంది. జబ్బుల ముప్పు తప్పుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి వరం: పిస్తాలో ఉండే పీచు ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది.దీనివల్ల అనవసరమైన చిరుతిళ్లపై వ్యామోహం తగ్గుతుంది.ఇందులో ఉండే ల్యుటిన్, జియాక్సాంథిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు చూపును మెరుగు పరుస్తాయి.

## బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్

జనవరి 6: పల్లె వెలుగు




పండుగ సీజన్ సందర్భంగా ప్రారంభించిన 3+ రోజువారీ డేటా ప్రమోషనల్ ఆఫర్ ని ఈ నెల 31 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్..దీూచీ బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం దిగ్గజం.. రూ.225 ప్లాన్‌పై డేటా ప్రయోజనాలు పెంచింది. ఈ స్పెషల్ ఆఫర్ జనవరి 31 వరకు అధికారికంగా పొడిగించింది. ఈ పొడిగింపు కింద.. ఇతర మూడు ప్రమోషనల్ ప్లాన్స్‌కు అదనపు డేటా ప్రయోజనాలు కొనసాగుతాయా అనే విషయంపై కంపెనీ ఇంకా క్లారిటీ ఇవ్వలేదు.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండి పండుగ ఆఫర్ కింద మొదట్లో బీఎస్ఎన్ఎల్ నాలుగు నిర్దిష్ట రీఛార్జ్.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
బుధవారం 07-01-2026

## అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి



మహానంది, పల్లె వెలుగు

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నంద్యాల శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ డీఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం సీతారామపురం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంచి, చెడు స్పర్శలపై అవగాహన కల్పించారు.వారు మాట్లాడుతూ..అపరిచిత వ్యక్తులు అసభ్యకరంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సమాచారం అందజేయాలన్నారు. వారి వద్ద ఏ తిను బండారాలు తీసుకోవద్దన్నారు. ఆపద వచ్చినప్పుడు వెంటనే 112 ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం హెడ్ కానిస్టేబుళ్లు మహమ్మద్ రఫీ, వెంకటేశ్వర్లు, మహిళా పోలీస్ మౌనిక , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సుంకులమ్మ వీధి నూతన శాఖ ఏర్పాటు



పల్లె వెలుగు నంద్యాల రూరల్.



సుంకులమ్మ వీధి సిపిఐ శాఖ సమావేశం రమీజాబీ అధ్యక్షతన జరిగింది .సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, లక్ష్మీదేవి, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి శశిధర్ హాజరు కావడం జరిగింది .అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా కె సునీత కుమారి, సహాయ కార్యదర్శిలుగా వి శ్రీదేవి, ఎన్ లక్ష్మి తోపాటు పదిమందితో ఏర్పాటు చేయడం జరిగింది.గత మూడు సంవత్సరముల నుండి కుంకులమ్మ వీధి సభ్యులు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నందుకు వారికి పార్టీ సభ్యత్వాలు ఇవ్వడం జరిగింది.

## మోసపూరిత కాల్స్‌లతో అప్రమత్తంగా ఉండాలి

నగర ప్రజలకు కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరిక

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ఫోన్ చేసి ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు ఉన్నాయని చెబుతూ ఫోన్ పే చేయాలంటూ మోసపూరిత కాల్స్ చేస్తున్న అజ్ఞాత వ్యక్తుల పట్ల నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. కర్నూలు నగర పరిధిలో ప్రజలకు కొందరు వ్యక్తులు తాము మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతున్నానని చెప్పి, ట్రేడ్ లైసెన్స్, ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిల పేరుతో యుపిఐ ద్వారా డబ్బులు చెల్లించాలంటూ మోసం చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ తరపున ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా పన్నులు లేదా ఇతర చెల్లింపులు అడగబోమని కమిషనర్ స్పష్టం చేశారు. పన్నుల వసూలు కోసం నగరపాలక సంస్థకు సంబంధించిన ఏ యుపిఐ ప్లాట్‌ఫాం లేదని తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే ప్రజలు నమ్మకుండా వెంటనే కాల్ కట్ చేయాలని, ఫోన్ పే లేదా ఇతర ఆన్‌లైన్ చెల్లింపులు చేయరాదని సూచించారు. ఇటువంటి మోసాలకు గురైన వారు లేదా అనుమానాస్పద కాల్స్ వచ్చినట్లయితే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అలాగే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వం అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయాలి.

-ముస్లిం హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కరాటే మా భాష.





పల్లె వెలుగు నంద్యాల రూరల్.

రాష్ట్రంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ముస్లిం హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కరాటే మాబాషా డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన పి మట నూతనంగా ఎవరికి పింఛన్లను మంజూరు చేయడం లేదని కేవలం పింఛన్ కలిగిన వ్యక్తి చనిపోతే అతని భార్యకు వితంతు పించను ఇస్తున్నారని అంతేతప్ప గత రెండు సంవత్సరాల నుండి ఎంతోమంది అర్హత కలిగిన వ్యక్తులు పించను కోసం ఎదురు చూస్తున్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు అధికారంలోకి రాకముందు 50 సంవత్సరాలకే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు పింఛన్లను ఇస్తాననీ వాగ్దానం చేశారని, కానీ ఆ వాగ్దానం నెరవేరలేదని ఆయన అన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారు ఎంతోమంది ఈ రెండు సంవత్సరాలలో రావటం జరిగిందని వారు పింఛను కోసం ఎదురుచూస్తున్నారని అధికారులు తమకు పైనుండి ఉత్తర్వులు రాలేదని నూతన పింఛన్ల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని అంటున్నారని ఆయన అన్నారు. అనేకమంది వితంతువులు సైతం పింఛన్ కోసం ఎదురు చూస్తున్నారని మానవతా దృక్పథంతో అయినా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నూతన పింఛన్లకు దరఖాస్తు చేసుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజలు ముఖ్యంగా పేద ప్రజలు వితంతువులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారి కనీస అవసరాలు తీర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఇప్పటికైనా నూతన పింఛన్లకు ఆమోదం తెలపాలని రాష్ట్రంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పింఛన్ అందే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ మేరకు ముస్లిం హక్కుల పోరాట సమితి ఒక తీర్మానానీ ఆమోదించింది.

## శాంతిరాం ఆస్పత్రిలో అరుదైన గుండె ఆపరేషన్ విజయవంతం









-ఒకేరోజు ఇద్దరికి 'రోటా' చికిత్స

నంద్యాల బ్యూరో. జనవరి 06 . (పల్లె వెలుగు ):

నంద్యాలలోని శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజీ విభాగం అరుదైన ఘనత సాధించింది.గుండె రక్తనాళాల్లో తీవ్రమైన కాల్షియం అడ్డంకులతో బాధపడుతున్న ఇద్దరు రోగులకు అత్యంత క్లిష్టమైన 'రోటా' (రోటబ్లేషన్) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి ప్రాణదానం చేశారు.తీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పెద్దా లింగమయ్య, బీకర్ బీ అనే ఇద్దరు రోగులు శాంతిరాం ఆస్పత్రిలో చేరారు. వీరి రక్తనాళాల్లో కాల్షియం పేరుకుపోయి రాయిలా గట్టిపడటంతో సాధారణ స్టెంటింగ్ ప్రక్రియ కష్టసాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో, కార్డియాలజిస్టులు డాక్టర్ టి. నిశిత రెడ్డి, డాక్టర్ ఈ. నిఖిల్ ప్రవీణ్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ఒకేరోజు వీరిద్దరికీ 'రోటా' ప్రొసీజర్ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ "కాల్షియం వల్ల రాయిలా మారిన రక్తనాళాలను అత్యాధునిక రోటా టెక్నాలజీతో శుభ్రం చేసి, ఆపై స్టెంట్ వేయడం జరిగింది. సాధారణంగా ఇలాంటి క్లిష్టమైన ప్రక్రియలు మెట్రో నగరాల్లో మాత్రమే జరుగుతుంటాయి. కానీ, శాంతిరాం హాస్పిటల్‌లోని అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ వసతులతో నంద్యాలలోనే దీనిని విజయవంతంగా పూర్తి చేశాం," అని వివరించారు.ప్రస్తుతం రోగులిద్దరూ కోలుకున్నారని, వారు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈ అరుదైన విజయం సాధించిన డాక్టర్ల బృందాన్ని శాంతిరాం హాస్పిటల్ యాజమాన్యం మరియు రోగుల బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.

## బస్సుల కొరతతో ఆదర్శ పాఠశాల విద్యార్థుల అవస్థలు





ఫుట్‌బోర్డుపై ప్రయాణం తప్పని బాధలు..

మహానంది, పల్లె వెలుగు

బస్సుల కొరత, ఆర్డిసి అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే పేద విద్యార్థులు.. చదువుకునే ఆకాంక్షతో మండల కేంద్రంలో సర్కారు బడిలో చదువుతున్నా.. సమయానికి బస్సులు రాక..ఆర్టీసీ బస్సుల కొరత విద్యార్థులని వేధిస్తుంది. సరిపడా బస్సులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు బస్సుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ఏడాది మూడు బస్సులు నడిపిన ఆర్టీసీ అధికారులు ఈ ఏడాది రెండు బస్సులు మాత్రమే నడుపుతూ ఉండటంతో, విద్యార్థుల అవస్థలు ప్రాణాంతకంగా మారాయి. గాజులపల్లె, మహానంది, ఆర్ఎస్ గాజులపల్లె, సీతారామపురం, గోపవరం, నందిపల్లె మార్గాల్లో కేవలం ఈ ఏడాది రెండు అస్సలు మాత్రమే నడుస్తున్నాయన్నారు. 40 మంది విద్యార్థులు పట్టే బస్సులో, వందకు పైగా విద్యార్థులు ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సుల డోర్ల వద్ద నిలబడి ప్రయాణించాల్సి వస్తుందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని, బిక్కు బిక్కుమంటూ, ప్రయాణం సాగిస్తున్న విద్యార్థులను చూసి వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అసలే పేద విద్యార్థులు.. చదువుకునే ఆకాంక్షతో సర్కారు బడుల్లో చదువుతున్నా.. సమయానికి గ్రామాల నుంచి బస్సులు రాక తరగతుల సమయానికి హాజరు కాలేక అవస్థలు పడుతున్నారని విద్యార్థులు తెలిపారు. ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమైనప్పటి నుంచి రెండు బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఫలితంగా స్కూళ్లకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. చదువుకోసం వెళ్లిన విద్యార్థులు తిరిగి ఇంటికి చేరేవరకూ తల్లిదండ్రులు ఆందోళనలో ఉంటున్నారు.ఆర్టీసీ అధికారులు మరో బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఈ-సాక్ష్య పోలీస్ యాప్ పై జిల్లా పోలీసు కార్యలయంలో ప్రత్యక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు.





అల్లే వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలోని పోలీసు సిబ్బందికి ఈ-సాక్ష్య పోలీసు యాప్ పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నేడు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్ యుగంధర్ బాబు ఆద్వర్యంలో సుమారు 60 మంది పోలీసు సిబ్బందికి( సి సి టి ఎన్ ఎస్ సిబ్బందికి)జిల్లా పోలీసు కార్యలయంలో ప్రత్యక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ (ఎన్ ఐ సి) అభివృద్ధి చేసిన వ-ాఖునెంష్ట్రుఖు(ఈ-సాక్ష్య ) పోలీస్ యాప్ అనేది పోలీస్ శాఖలకు అందుబాటులో ఉన్న మొబైల్ యాప్, పోలీసు అధికారులు నేర స్థల పరిశీలన సాక్షాదారాల సేకరణ మొదలగు వాటిని ఫోటోలు ,వీడియోల రూపంలో 4 నిమిషాల వరకు రికార్డ్ చేయవచ్చు అని తెలిపారు.సదరు వీడియోలు మరియు ఆడియో సాక్ష్యాలను ప్రత్యక్షంగా సేకరించిన సాక్ష్యాలు వెంటనే క్లౌడ్ ఆధారిత సర్వర్‌లలో అప్‌లోడ్ చేయబడతాయి, దీనివల్ల సాక్ష్యాలు తారుమారు అయ్యే అవకాశం ఉండదని అన్నారు.ప్రతి ఫోటో లేదా వీడియో,ఆడియో ఎక్కడ, ఏ సమయంలో తీశారో తెలిపే జిపిఎస్ లొకేషన్ మరియు టైమ్ స్టాంప్ ఆటోమేటిక్‌గా రికార్డ్ అవుతుందని అన్నారు.భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి ఎన్ ఎస్ ఎస్) నిబంధనలకు అనుగుణంగా డిజిటల్ ఆధారాలను సురక్షితంగా నిల్వ చేస్తుంది.దీని వలన పోలీసులు సేకరించిన సాక్షాదారాల మార్పులు చెయ్యకుండా క్లౌడ్‌లో నిల్వ చేయబడతాయి. ఈవిదంగా చెయ్యడం ద్వారా కేసుల విచారణల్లో సమయం తగ్గుతుంది మరియు నేరం చేసిన వారికి తప్పనిసరిగా శిక్ష విదించబడడం జరుగుతుందని తెలిపారు.ఈ విదానం దేశవ్యాప్తంగా వివిద రాష్ట్రాల్లో అమలులో ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తో పాటు డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ధనమ్మ పాల్గొన్నారు.

# శాంతిరాం ఆస్పత్రిలో అరుదైన గుండె ఆపరేషన్ విజయం

## ఒకేరోజు ఇద్దరికి 'రోటా' చికిత్స





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాలలోని శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజీ విభాగం అరుదైన ఘనత సాధించింది. గుండె రక్తనాళాల్లో తీవ్రమైన కాల్షియం అడ్డంకులతో బాధపడుతున్న ఇద్దరు రోగులకు అత్యంత క్లిష్టమైన 'రోటా' (రోటబిలేషన్) ప్రక్రియను విజయవంతంగా నిర్వహించి ప్రాణదానం చేశారు.వివరాల్లోకి వెళ్తేతీవ్రమైన గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న పెద్దా లింగమయ్య, బీకర్ బీ అనే ఇద్దరు రోగులు శాంతిరాం ఆస్పత్రిలో చేరారు. వీరి రక్తనాళాల్లో కాల్షియం పేరుకుపోయి రాయిలా గట్టిపడటంతో సాధారణ స్టెంటింగ్ ప్రక్రియ కష్టసాధ్యంగా మారింది. ఈ నేపథ్యంలో, కార్డియాలజిస్టులు డాక్టర్ టి. నిశిత రెడ్డి, డాక్టర్ ఈ. నిఖిల్ ప్రవీణ్ ఆధ్వర్యంలోని వైద్య బృందం ఒకేరోజు వీరిద్దరికీ 'రోటా' ప్రొసీజర్ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. "కాల్షియం వల్ల రాయిలా మారిన రక్తనాళాలను అత్యాధునిక రోటా టెక్నాలజీతో శుభ్రం చేసి, ఆపై స్టెంట్ వేయడం జరిగిందని తెలిపారు. సాధారణంగా ఇలాంటి క్లిష్టమైన ప్రక్రియలు మెట్రో నగరాల్లో మాత్రమే జరుగుతుంటాయి అన్నారు. కానీ, శాంతిరాం హాస్పిటల్‌లోని అత్యాధునిక క్యాథ్ ల్యాబ్ వసతులతో నంద్యాలలోనే దీనిని విజయవంతంగా పూర్తి చేశాం," అని వివరించారు.ప్రస్తుతం రోగులిద్దరూ కోలుకున్నారని, వారు క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. ఈ అరుదైన విజయం సాధించిన డాక్టర్ల బృందాన్ని శాంతిరాం హాస్పిటల్ యాజమాన్యం మరియు రోగుల బంధువులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతానికి సహకరించాలి

**కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ పి.విశ్వనాథ్**

**రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల సహకారం అత్యంత కీలకమని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ అనేది ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి సవరించే ప్రత్యేక ప్రక్రియగా ఆర్వో వివరించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చేయడం, మరణించిన వారు, డూప్లికేట్ పేర్లు తొలగించడం, చిరునామా మారిన ఓటర్ల వివరాలు సరిచేయడం, కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్లను ఓటర్ల జాబితాలో చేర్చడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ విధంగా రూపొందే ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆర్వో పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ప్రజల్లో ఏర్పడే సందేహాలు, అపోహలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహా సూచనలతో నివృత్తి చేసి, ఎన్నికల సంఘం అందించిన అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమన్వయంతో ప్రచారం చేయాలని సూచించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం అందరి బాధ్యతగా పేర్కొన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటిపిలు అడగరని, గుర్తింపు కార్డుతోనే ఇంటింటికీ వచ్చి ధృవీకరణ చేపడతారని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామని, బీఎల్‌వోలు ప్రజల వద్దకు వచ్చినప్పుడు సహకరించేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని ఆర్వో కోరారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ కే.వి.సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ ధనుంజయ, ఎస్ఈ రమణ మూర్తి, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవాలి



నంద్యాల బ్యూరో. జనవరి 06 . (పల్లె వెలుగు ):




నంద్యాలలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం మరియు జేఎన్‌టీయూఏ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ అనంతపురం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఏఐ ఫౌండేషన్ అండ్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అంశంపై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రారంభ కార్యక్రమానికి జేఎన్‌టీయూఏ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. ప్రసాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం సభను ఉద్దేశించి మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు ప్రస్తుత కాలంలో విద్య, పరిశోధన మరియు పరిశ్రమలలో కీలక పాత్ర పోషిస్తున్నదని తెలిపారు. అధ్యాపకులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నవీకరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.సమన్వయకర్త డా. ఎస్. ఎం.డి. ఫారూక్ కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. కృత్రిమ మేధస్సు యొక్క ప్రాథమిక సూత్రాలు మరియు మేధావంతమైన వ్యవస్థలపై లోతైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. ప్రసాంతి మాట్లాడుతూ, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు బోధనా నైపుణ్యాలు మరియు పరిశోధన సామర్థ్యాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.భవిష్యత్తు సాంకేతిక పరిణామాల్లో కృత్రిమ మేధస్సు ప్రాధాన్యతను వివరించి, పాల్గొన్న అధ్యాపకులు ఈ ఎఫ్డీపి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ఐదు రోజుల ఎఫ్డీపిలో నిపుణుల ఉపన్యాసాలు, పరస్పర చర్యలతో కూడిన సెషన్లు మరియు ప్రాయోగిక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని నిర్వాహకులు తెలిపారు.

# సంక్రాంతికి మెగాస్టార్ సినిమా విడుదల సందర్భంగా ముగ్గుల పోటీలు

మెగాస్టార్ సినిమా విడుదలకు రంగురంగుల ముగ్గులు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మెగాస్టార్ చిరంజీవి నటించిన "వరప్రసాద్ వస్తున్నాడు" సినిమా విడుదల సందర్భంగా, మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్స్ అభిమాన సంఘం మరియు బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. నంద్యాల పట్టణంలోని స్థానిక మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 10వ తేదీన ఈ ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పోటీలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ పోటీలకు తెలుగింటి ఆడపడుచులు ఎవరైనా పాల్గొనవచ్చని, ఇందుకోసం ఈ నెల 8వ తేదీలోపు నిర్వాహకులు అందించిన 9160654801 నంబర్‌కు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే పోటీల్లో పాల్గొనే అర్హత ఉంటుందని ఈ రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితంగా ఉంటుందని స్పష్టం చేశారు. అలాగే ఈ పోటీలో 1, 2, 3 బహుమతులతోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి (100 మంది కి) సంక్రాంతి సందర్భంగా విడుదలవుతున్న "వరప్రసాద్ వస్తున్నాడు" సినిమా టికెట్లను వంద మంది మహిళలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు చిరంజీవి ఫ్యాన్స్ ప్రతినిధులు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో విశ్వనాథ్, సుధీర్, పసుపులేటి ప్రసాద్, రెడ్ రోజ్ కృష్ణ, శివ, ప్రశాంతి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

బుధవారం 07-01-2026


## రబి సీజన్లో పంట నమోదును పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి



**నిర్ణీత వ్యవధిలో పంట నమోదు చేయాలి.**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 6



ఎమ్మిగనూరు మండలంలో లో ఉన్న ఎర్రకోట గ్రామములోని విజయ్ భారత్ రైతు పొలములో చీనీ తోటలో అంతర పంటగా మినుము మరియు వేరుశనగ రకము వశిష్ఠ రకాలను పరిశీలించిట మయినది మరియు పంట నమోదును ఏ విధంగా చేస్తున్నారు అని పరిశీలించట మయినది.త్వరగా రబీ పంట నమోదు చేయాలని ఆదేశించేట మైనది.ఎమ్మిగనూరు మండలంలో పెండింగ్ ఉన్న 3101 రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ ఐడి కింద నమోదు చేసుకోలేదు, రిజిస్ట్రేషన్ చేయనటువంటి రైతులు కూడా వెంటనే సమీప రైతుసేవ కేంద్రం దగ్గరికి వెళ్లి వెంటనే రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే ప్రభుత్వం నుంచి రావలసిన పథకాలు అన్ని నిలిచిపోతాయి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ మిగతా పథకాలు కూడా రైతుకు రావు,కావున వెంటనే రైతుల రిజిస్ట్రేషన్ అయినటువంటి 13 సంఖ్య గల ఐడి వెంటనే చేయించుకోండి.జిల్లాలో కావలసినంత బఫర్ స్టాక్ యూరియా ఉంది రైతులందరూ అధైర్య పడవద్దు. ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతుల అడిగిన వెంటనే యూరియా సప్లై చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి , మండల వ్యవసాయ అధికారి శివశంకర్ సాంకేతిక వ్యవసాయ అధికారులు, రాఘవేంద్ర అల్లిపీరా ,విఏఏ లు రాజేష్, షైనీ, రసూల్ మరియు రైతులు పాల్గొన్నారు.ం

## సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాలి

**అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి**



మహానంది, పల్లె వెలుగు

సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరు ప్రయోజనం పొందాలన్నదే ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలలో ఆర్టిఐ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేట్ డీన్ మాట్లాడుతూ.. విద్యార్థులు సమాచార హక్కు చట్టంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, దరఖాస్తు చేసే విధానం మొదటి అప్పీలు, రెండవ అప్పీలు ఎలా చేయాలి అనే పరిజ్ఞానం కలిగి ఉంటే పారదర్శకత జవాబుదారీతనం పెరుగుతుందని తెలిపారు. ప్రతి భారతీయ పౌరుడు ఈ చట్టాన్ని వినియోగించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.విద్యార్థులు ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా ఉపయోగించి సామాజిక న్యాయం, వ్యవస్థాపక స్పష్టత సాధించవచ్చని అన్నారు.చట్టం ప్రకారం, పబ్లిక్ అధికారికి సమాచార అభ్యర్థన వచ్చిన తర్వాత నిర్ణీత కాలంలో 30-రోజుల్లో సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత ఉందని, లేకపోతే అపిలేటు అధికారి లేదా సమాచార కమిషన్ యాంత్రిక చర్యలు చేపడతాయని వివరించారు. చట్టం యొక్క ప్రధాన లక్ష్యాలు పౌరులకు పారదర్శకత కల్పించడం,ప్రభుత్వ చర్యల్లో జవాబుదారీతనాన్ని పెంచడం, అవినీతిని తగ్గించడానికి సహకారం,ప్రజాస్వామ్యం విస్తరించడానికి ప్రజలను సమాచారం మీద ఆధారపరిచే అవకాశం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఏ. వీరయ్య,త్రివిక్రమ్ రెడ్డి, గీతా శిరీష,ఉమామహేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ పరీక్షా శిబిరాలు ప్రారంభం.





-నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం నిర్వహణ.

-ప్రారంభించిన మహిళా వైద్య విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మాధవి, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ.

-క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు అవసరం: డాక్టర్ రవి కృష్ణ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ ( గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్) ను ప్రాథమిక దశలో గుర్తించడం కోసం ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షా శిబిరాలు మంగళవారం నుండి వారం రోజులపాటు నంద్యాలలో అన్ని స్త్రీ వ్యాధి నిపుణుల ఆసుపత్రులలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న జాబిల్లి ఆసుపత్రి లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ లాంచనంగా రిబ్బన్ కత్తిరించి శిబిరాలు ప్రారంభించారు.డాక్టర్ మాధవి, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించడానికి అవసరమైన పాప్ స్మియర్ పరీక్షలు, హెచ్.పి.వి. డిఎన్ఏ పరీక్షలు 30 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ నిర్వహించడం కోసం ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని, కొన్ని పరీక్షలు అందరికీ ఉచితంగా, కొన్ని పరీక్షలు స్తోమత ఉన్న వారికి రాయితీతో, పేదలకు ఉచితంగా వారం రోజులపాటు నంద్యాలలో ఉన్న అన్ని స్త్రీ వ్యాధి నిపుణుల ఆసుపత్రులలో చేస్తున్నామని తెలిపారు.ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు చాలా కీలకమని అన్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయడానికి ఆస్కారం ఉంటుందని, ఎన్టీఆర్ వైద్య సేవలో క్యాన్సర్ ఆసుపత్రుల్లో ఈ చికిత్సలు ఉచితంగా చేస్తారని అన్నారు. మంత్రి ఫరూక్ గతంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మంజూరు చేసిన స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉందని తెలిపారు.నంద్యాల మహిళా వైద్యులు ఏర్పాటు చేసిన ఈ పరీక్షా శిబిరాలలో పరీక్షలు చేయించుకోవల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ వసుధ, డాక్టర్ హరిత,ఐఎంఏ నంద్యాల పూర్వ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ వినోద్, డాక్టర్ జఫ్రుల్లా, వైద్యులు డాక్టర్ పెసల అశోక్, డాక్టర్ పాండురంగారావు, డాక్టర్ నీలా ప్రసాద్ ,మహిళా వైద్య విభాగం పూర్వ అధ్యక్షులు డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణకుమారి, అకడమిక్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మల్లీశ్వరి,కార్యదర్శి డాక్టర్ లలిత పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లాలో బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కమిటీ ప్రకటన





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)ని మరింత బలోపేతం చేసే దిశగా ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పాల్గొని కమిటీ వివరాలను వెల్లడించారు.బీసీల అభ్యున్నతే లక్ష్యం:ఈ సందర్భంగా జిల్లా ఓబీసీ మోర్చా ప్రతినిధులు మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి సమర్థులైన బీసీ నాయకులకు ఈ కమిటీలో చోటు కల్పించినట్లు తెలిపారు. ప్రధానంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన వివిధ కులాల ప్రతినిధులను కలుపుకుంటూ పార్టీని గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు.కేంద్ర పథకాలపై అవగాహన:నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న అనేక పథకాలను సామాన్యులకు చేరవేయడమే తమ ప్రధాన లక్ష్యమని నాయకులు వివరించారు. లబ్ధిదారులకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఓబీసీల అభివృద్ధికి కృషి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల పార్టీ బీజేపీ:బీజేపీపై ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న విమర్శలను ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండించారు. "సబ్‌కా సాత్-సబ్‌కా వికాస్" నినాదంతో బీజేపీ ముందుకు సాగుతోందని, ఇందులో కుల, మత వివక్షలకు తావులేదని స్పష్టం చేశారు. జమ్మూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు మైనారిటీలు సైతం బీజేపీని ఆదరిస్తున్నారని, పార్టీని మతపరమైనదిగా చిత్రీకరించడం కేవలం కాంగ్రెస్, కమ్యూనిస్టుల దుష్ప్రచారం మాత్రమేనని వారు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులు మరియు జిల్లా బీజేపీ కీలక నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు తప్పనిసరిగా కోడింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలి










నంద్యాల బ్యూరో. జనవరి 06 . (పల్లె వెలుగు ):

నంద్యాలలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజ్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సిఎస్ఇ విభాగం ఆధ్వర్యంలో "ఆరోహ 2కే26 అనే ఘనమైన విభాగోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఇ విభాగానికి చెందిన మొదటి సంవత్సరం నుండి చివరి సంవత్సరం వరకు అన్ని సంవత్సరాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు తప్పనిసరిగా కోడింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, అలాగే కొంతమంది విద్యార్థులు ఉద్యమవేత్తలుగా మారి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని సూచించారు.విభాగాధిపతి డా. ఎస్. ఎం.డి. ఫారూక్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సహపాఠ్య మరియు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.బేసిక్ సైన్సెస్ విభాగాధిపతి డా. బి. శేషయ్య కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రోత్సహిస్తూ, సాంకేతిక పరిజ్ఞానం మరియు సృజనాత్మకత మధ్య సమతుల్యత అవసరమని వివరించారు.ఈ విభాగోత్సవంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి తమ ప్రతిభను చాటుకున్నారు.ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# విద్యతో పాటు స్వచ్ఛతపై అవగాహన అవసరం





**-నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

చిన్న వయసులో నుంచే విద్యతో పాటు స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన తప్పనిసరిగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. మంగళవారం విద్యానగర్‌లోని మాంటెస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛత అనేది ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని, రోజూ చేసే చిన్న చిన్న పనులే పెద్ద మార్పుకు దారి తీస్తాయని, ప్రజలంతా కలిసి కర్నూలును ఆదర్శ నగరంగా తీర్చిదిద్దవచ్చని వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల ప్రజా ప్రదేశాలు మలినమవుతాయని, చెత్తబుట్టల సరైన వినియోగం ద్వారా రహదారులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు. తడి చెత్తకు ఆకుపచ్చ బిన్, పొడి చెత్తకు నీలం బిన్, ప్రమాదకర చెత్తకు ఎరుపు బిన్ వినియోగం వల్ల చెత్త నిర్వహణ సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు. ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి దీర్ఘకాలిక నష్టం జరుగుతుందని, డ్రైనేజీలు మూసుకుపోయి వరదల సమస్య తలెత్తుతుందని, జంతువులు, నేల నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతుందని అన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జ్యూట్ సంచుల వినియోగం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని, అవి మన్నికగా ఉండటంతో పాటు పునర్వినియోగానికి అనుకూలమని చెప్పారు.ఇళ్ల స్థాయిలోనే కంపోస్టింగ్ చేపట్టడం ద్వారా వంటింటి చెత్తను ఎరువుగా మార్చవచ్చని, దీనివల్ల చెత్త పరిమాణం గణనీయంగా తగ్గుతుందని కమిషనర్ తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో నగరానికి మెరుగైన ర్యాంకు సాధించాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమని, శుభ్రత నిబంధనలు పాటించడం, మున్సిపల్ సిబ్బందికి సహకరించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని కోరారు. విద్యార్థులు స్వచ్ఛత రాయబారులుగా మారి కుటుంబాలు, సమాజంలో అవగాహన పెంచాలని సూచించారు.పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్య ప్రమాదాలను తగ్గిస్తాయని, శుభ్రమైన నగరం జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని, పర్యావరణ పరిరక్షణ వల్ల దీర్ఘకాలిక శ్రేయస్సుతో పాటు పెట్టుబడులు, పర్యాటకాన్ని ఆకర్షించే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. చేతులు శుభ్రంగా కడగడం వంటి అలవాట్లు వ్యాధుల వ్యాప్తిని అడ్డుకుంటాయని, ఆరోగ్యవంతమైన విద్యార్థులే ఆరోగ్యవంతమైన నగరానికి పునాదని కమిషనర్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, కార్యదర్శి నాగరాజు, ప్రిన్సిపాల్ కే.స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ రేణుక రెడ్డి, ఉపాధ్యాయులు, సుబ్బలక్ష్మి, మల్లేశ్వరి, మహేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


# యూ పి హెచ్ సి లో జాడ కనిపించని ల్యాబ్ టెక్నీషియన్












**ఇబ్బంది పడుతున్న రోగులు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక సలీంనగర్ లో ఉన్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ల్యాబ్ టెక్నీషియన్ సుబ్బయ్య జడ కనిపించడం లేదని, ఎప్పుడు చూసినా రోగులకు అందుబాటులో ఉండడం లేదని, రోగులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే లాప్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న సుబ్బయ్య సుమారు మూడు నెలల నుండి విధులకు డుమ్మా కొడుతున్నాడని రోగులు వాపోతున్నారు. రోగులకు రక్త పరీక్షలు చేయాలన్న అక్కడ ఉన్న ఏఎన్ఎంలు రాపిడ్ కిట్ పరీక్షతో టైఫాయిడ్, డెంగు, మలేరియా పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారించి డాక్టర్ వైద్యం నిర్వహిస్తున్నారని రోగులు వాపోతున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ లేకపోవడంతో వారానికి రెండుసార్లు ఇతర యుపిహెచ్సి సెంటర్ నుండి బుధవారం, శుక్రవారం టెక్నీషియన్ వస్తున్నాడని రోగులు తెలిపారు. ఏదేమైనా యూ పీ హెచ్ సి సెంటర్ నందు టెక్నీషియన్ ప్రతిరోజు ఉండే విధంగా వైద్యులు చర్యలు తీసుకోవాలని రోగులు కోరుతున్నారు.పలుమార్లు డిఎం అండ్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేశాం. డాక్టర్ శ్వేత.సలీం నగర్ లో ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ నందు ల్యాబ్ టెక్నీషియన్ కొరత విషయం జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్ళామని సలీంనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ శ్వేత తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్వేత మాట్లాడుతూ సలీం నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు టెక్నీషియన్ సుబ్బయ్య మూడు నెలల నుండి రావడంలేదని తెలిపారు. టెక్నీషియన్ విషయం డిఎం అండ్ హెచ్ ఓ దృష్టికి తీసుకువెళ్లగా డిఎం అండ్ హెచ్ ఓ వేరే యు పి హెచ్ సి సెంటర్ నుండి ప్రతి వారంలో బుధ, శుక్రవారం సలీంనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు రోగుల రక్తపరీక్షలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. త్వరలో సలీంనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ నందు రెగ్యులర్గా ల్యాబ్ టెక్నీషియన్ ఉండే విధంగా చర్యలు చేపడతామని డాక్టర్ శ్వేతా తెలిపారు.

# డ్రైవర్ల అప్రమత్తతే లక్ష్యం: నన్నూరు టోల్ ప్లాజా వద్ద 'రోడ్డు భద్రతా' కార్యక్రమం







పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో మంగళవారం తెల్లవారుజామున కర్నూలు సమీపంలోని నన్నూరు టోల్ ప్లాజా వద్ద రవాణా శాఖ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని, డ్రైవర్లలో అవగాహన పెంచేందుకు రవాణా, పోలీస్ మరియు నేషనల్ హైవే అధికారులు సంయుక్తంగా ఈ తనిఖీలు చేపట్టారు.నిద్రమత్తు వదలగొట్టి.. టీ తాపించి..సుదీర్ఘ ప్రయాణాలు చేసే ఆల్ ఇండియా పర్మిట్ బస్సులు, లారీలు మరియు ఇతర వాహనాలను అధికారులు ఆపారు. తెల్లవారుజామున డ్రైవర్లు నిద్రమత్తుకు లోనై ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున, వారిని వాహనాల నుంచి దింపి ముఖం కడుక్కోవాలని సూచించారు. అనంతరం వారికి టీ అందించారు. ప్రయాణ సమయంలో అలసటగా అనిపించినప్పుడు వాహనాన్ని సురక్షిత ప్రాంతంలో ఆపి, ముఖం కడుక్కుని విశ్రాంతి తీసుకోవాలని అధికారులు డ్రైవర్లకు హితవు పలికారు.'గుడ్ సమారిటన్' (రాజ్ – వీర్) పై అవగాహనరోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడేందుకు ముందుకు వచ్చే వారికి రక్షణ కల్పించే "రాజ్ – వీర్" (గుడ్ సమారిటన్) విధానం గురించి అధికారులు డ్రైవర్లకు వివరించారు. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడాలని కోరారు.పాల్గొన్న అధికారులుఈ కార్యక్రమంలో రవాణా శాఖ మోటార్ వాహన తనిఖీ అధికారులు (×లు) ఎస్. నాగరాజ నాయక్, యం.వి. సుధాకర్ రెడ్డి, వారి సిబ్బంది పాల్గొన్నారు. వీరితో పాటు:ఓర్వకల్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది.రోడ్ సేఫ్టీ పెట్రోలింగ్ బృందం.నేషనల్ హైవే (×–40) పెట్రోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాజపా జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి నియామకం పై హర్షం

పల్లెవెలుగు బేతంచెర్ల( జనవరి 6):
డోన్ మార్కెట్ యార్డ్ కమిటీలో కూటమిలో భాగంగా భారతీయ జనతా పార్టీ తరపున డైరెక్టర్ గా భాజపా జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి ని ప్రకటించిన సందర్భంగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచి మధుకి, జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ కి కృతజ్ఞతలు బేతంచెర్ల మండలం బిజెపి నాయకులు కార్యకర్తలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డోన్ సీనియర్ అడ్వకేట్, బేతంచెర్ల మండలం భారతీయ జనతా పార్టీ లీగల్ అడ్వైజర్ నందిపల్లి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుద్దేటి హరి, టౌన్ ప్రధాన కార్యదర్శిలు రవిశంకర్ నాయుడు, లక్ష్మీనారాయణ, బిజెపి అధిష్టానానికి డోన్ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల టౌన్ ఉపాధ్యక్షుడు కోట్ల హరికృష్ణ, కార్యదర్శులు టైలర్ రాముడు, ఎం.ఎన్ రాజు, గోవిందు, మండల కార్యదర్శి డాక్టర్ ఆర్ రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు వెంకటకృష్ణ , మండల ఎస్సీ మోర్చా నాయకులు గోరుమానుకొండ గణ మద్దిలేటి, యువ మోర్చా నాయకులు భాస్కర్, సభ్యులు బాలేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. చివరగా నాగ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు కి సందు వెంకటరమణ కి కృతజ్ఞతలు ,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 8న పోతిరెడ్డిపాడును సందర్శించనున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పర్యటనను విజయవంతం చేయండి**

**.రైతులకు పిలుపునిచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు.**




పల్లె వెలుగు నంద్యాల.
ఈ నెల 8వ తేదీన పోతిరెడ్డిపాడును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య సందర్శించనున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేయండని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు రైతులకు పిలుపునిచ్చారు. నంద్యాల సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలోఎన్. రంగనాయుడు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతుల పథకాన్ని తానే ఆపివేయడం జరిగిందని స్పష్టమైన ప్రకటన చేశారని పేర్కొన్నారు. రాయలసీమలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని గత కొంత కాలంగా సిపిఐ పార్టీ తరఫున పోరాడుతున్నామన్నారు. చంద్రబాబు ఈ ప్రాంతవాసి అయి ఉండి కూడా తెలంగాణ ప్రాజెక్టులకు మేలు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ నెల 8వ తేదీ గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు రామాంజనేయులు, రామచంద్రయ్య, రాయలసీమ జిల్లాల పరిధిలోని సిపిఐ జిల్లా కార్యదర్శులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన వివరించారు. పోతిరెడ్డిపాడు విస్తరణ పూర్తయితే ముచ్చుమర్రి, నిప్పుల వాగు, గండికోట రిజర్వాయర్, బ్రహ్మసాగర్ ప్రాజెక్టులకు నీరు అందుతుందని రంగనాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ని రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హాజీ షేక్ హసన్ బాషా మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం నంద్యాలలోని మంత్రి కార్యాలయం నందు ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ , హసన్ బాషా కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం, రాబోయే హజ్ యాత్ర ఏర్పాట్లు మరియు హజ్ కమిటీ ద్వారా యాత్రికులకు కల్పించాల్సిన సౌకర్యాల గురించి ఈ సందర్భంగా చర్చించారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, హజ్ యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి ఫరూక్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
బుధవారం 07-01-2026


## సరిహద్దు రాష్ట్రాల నుండి జిల్లాలోకి అక్రమంగా పెట్రోలియం రవాణా కాకుండా ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటు

**జాయింట్ కలెక్టర్ నూరుల్**



**రిఖమర్‌పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



సరిహద్దు రాష్ట్రాల నుండి జిల్లాలోకి అక్రమంగా పెట్రోలియం రవాణా కాకుండా కట్టడి చేయడానికి ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు.మంగళవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో అక్రమ పెట్రోలియం రవాణా పై ఎన్ఫోర్స్‌మెంట్ ప్రొటెక్షన్ కమిటీతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక నుండి ఆంధ్రప్రదేశ్‌లోకి అక్రమంగా, అనుమతి లేకుండా పెట్రోలియంను తరలించి ఇక్కడ విక్రయిస్తున్నారన్నారు.. కర్ణాటకలో ధరలు తక్కువగా ఉండటం వల్ల ఇలా చేస్తున్నారని, దీనివల్ల రాష్ట్రానికి పన్ను ఆదాయం తగ్గడమే కాకుండా సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.. దీనిని అరికట్టడానికి సివిల్ సప్లైస్ కమిషనర్ వారి ఆదేశాల మేరకు జాయింట్ ఎన్ఫోర్స్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... సంబంధిత కమిటీలో రవాణా శాఖ, లీగల్ మెట్రాలజీ శాఖ, సివిల్ సప్లైస్ శాఖ, కమర్షియల్ టాక్స్ శాఖ లు నాలుగు విభాగాలుగా కలిసి పనిచేస్తాయన్నారు.. ఈ బృందాలు సంయుక్తంగా వారానికి రెండు సార్లు తనిఖీలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ బృందాలను ఆదేశించారు.. లీగల్ మెట్రాలజీ వారు స్టాంపింగ్ మరియు కాలిబ్రేషన్ సరిగ్గా ఉన్నాయో లేదో చూడాలి, అలాగే సివిల్ సప్లైస్ నిబంధనల ప్రకారం వాహన రిజిస్ట్రేషన్ మరియు సంబంధిత పత్రాలను తనిఖీ చేయాలన్నారు. ఏవైనా అక్రమాలు జరిగితే కేసులు నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిటిసి శాంత కుమారి, కమర్షియల్ టాక్స్ అధికారులు, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఆయిల్ కంపెనీ మేనేజర్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక











**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 6**

ఎమ్మిగనూరు పట్టణంలోని 21వ వార్డులో నివాసం ఉన్న శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త మాచాని నీలా మురళీధర్ ప్రమాదవశాత్తు కాలికి గాయమై చికిత్స పొంది తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ తమ ఆత్మీయ శుభాకాంక్షలను తెలియజేశారు.భక్తి సేవలతో నిరంతరం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్న మాచాని నీలా మురళీధర్ త్వరలోనే మళ్లీ స్వామివారి సేవల్లో చురుగ్గా పాల్గొనాలని వారు ఆకాంక్షించారు.ఈ పరామర్శ సమయంలో కుటుంబ సభ్యులు మాచాని జగదీష్ , మాచాని శివ శంకర్ , మాచాని శ్రీకాంత్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప , రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి వీరుపాక్షి రెడ్డి , నందవరం మండల కన్వీనర్ జె. శివారెడ్డి గౌడ్ , పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి , చేనేత జిల్లా అధ్యక్షులు కామర్త నాగేశప్ప , ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు , సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ , పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి గుడికల్ అల్తాఫ్ , కరే రాము , పట్టణ కార్యదర్శులు గురువ మాభాష , జెరుబండి రఘువీర గారు, 2వ వార్డు ఇన్‌చార్జ్ గడిగే చంద్ర గారు, 4వ వార్డు ఇన్‌చార్జ్ కనికె నాగేంద్ర , 3వ వార్డు చేనేత మల్లి , పట్టణ బీసీ సెల్ కార్యదర్శి మాచాని రఘు , 5వ వార్డు నాయకులు ఇబ్రహీం , మిట్ట సోమపురం సర్పంచ్ నరసింహులు గారు, గురుజాల సర్పంచ్ వీరాస్వామి , హాలహర్వి జయ రాముడు , తిమ్మాపురం వీరాంజనేయులు , మాసుమాన్ దొడ్డి బి. శ్రీనివాసులు , మాసుమాన్ దొడ్డి హనుమంతు , మాసుమాన్ దొడ్డి పోస్ట్ శ్రీనివాసులు , బనవాసి రాజ్ కుమార్ , కోటేకల్ పాపన్న సొగనూరు ప్రతాప్ గౌడ్ , కనకవీడు చంద్రశేఖర్ ఆచారి గురుజాల కోట వీరేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణలో ఆరు మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించాలి







**-పది కీలక పారామీటర్లలో ఉత్తమ పనితీరు కనబర్చాలి.సర్క్యులర్ ఎకానమీ పిఎం సూర్య ఘర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించి ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుతూ ఆహ్లాదకర జీవనం గడిపేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వచ్ఛ సర్వేక్షణ2025లో భాగంగా నిర్దేశించిన 10 కీలక పారామీటర్లపై మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణలో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించేలా లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా క్రింది పది పారామీటర్లలో ప్రతి మున్సిపాలిటీ ఉత్తమ పనితీరు కనబర్చాలని ఆదేశించారు.కనిపించే పరిశుభ్రత రహదారులు, మార్కెట్లు, బస్టాండ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా కనిపించేలా రోజువారీ పారిశుధ్య చర్యలు చేపట్టాలి.వ్యర్థాల విభజన, సేకరణ & రవాణా ఇంటింటి నుంచి తడిపొడి చెత్తను వేరు చేసి సేకరించి శాస్త్రీయంగా రవాణా చేయాలి.సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల సమర్థ నిర్వహణ ద్వారా డంపింగ్ యార్డుల సమస్యను తగ్గించాలి.పారిశుధ్యానికి ప్రాప్యత ప్రతి కుటుంబానికి మరుగుదొడ్ల సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలి.వాడిన నీటి నిర్వహణ గ్రే వాటర్ నిర్వహణ ద్వారా మురుగు నీరు రోడ్లపై నిల్వ కాకుండా చూడాలి.డీస్లడ్జింగ్ సేవల యాంత్రీకరణ సెప్టిక్ ట్యాంకుల శుభ్రతను యాంత్రీకృత పద్ధతుల్లో నిర్వహించాలి.స్వచ్ఛత కోసం వకాలత్వం (ఆఇజశీఘఎఎ) ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి.పర్యావరణ వ్యవస్థ బలోపేతం & సంస్థాగత ప్రమాణాలు మున్సిపల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి.పారిశుధ్య కార్మికుల సంపూర్ణ సంక్షేమం కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలి.పౌరుల అభిప్రాయం & ఫిర్యాదుల పరిష్కారం – స్వచ్ఛ సర్వేక్షణ, అన్నా క్యాంటీన్, మున్సిపల్ సేవలపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించి వేగంగా సమస్యలు పరిష్కరించాలి.స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్లో ప్రజాభిప్రాయానికి కీలక ప్రాధాన్యం ఉన్నందున, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కొరత తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికతో త్రాగునీటి వసతులు కల్పించాలన్నారు. తాము చేస్తున్న పనులు అధిక సంఖ్యలో ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. అలాగే సర్క్యులర్ ఎకానమీ దిశగా పిఎం సూర్య ఘర్ పథకంపై ప్రత్యేక ఫోకస్ పెట్టి, సౌరశక్తి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నిర్దేశించిన ప్రమాణాల మేరకు స్వచ్ఛ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్లో జిల్లా ముందంజలో నిలిపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అదేవిధంగా మెప్మా కార్యక్రమాల ద్వారా మహిళలకు జీవనోపాధి అవకాశాలు పెంచాలని, ఈ రంగంలో జిల్లా ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న నేపథ్యంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల, డోన్, నందికొట్కూరు, బేతంచెర్ల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్లు శేషన్న, ప్రసాద్ గౌడ్, వెంకట్రామిరెడ్డి, హరిప్రసాద్, కిషోర్, రమేష్ బాబు లతో పాటు మెప్మా పిడి వెంకట దాసు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు రేనాటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు ఆహ్వానం.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



నంద్యాల జిల్లా కేంద్రంలో ఈనెల 11వ తేదీ ఆదివారం ఉదయం 10:30కు కలెక్టర్ ఆఫీస్ ఆడిటోరియంలో నిర్వహించ తలపెట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు, రేనాటి యుద్ధ వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మంగళవారం నాడు నంద్యాలలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ పిసి వెంకటసుబ్బయ్య, వడ్డే జనార్ధన్, మంజుల సుబ్బరాయుడు, వడ్డే శీను, వడ్డే చక్రధర్, సంపంగి జయకృష్ణ, శిల్పి సుబ్బరాయుడు, నాగేంద్ర సంపంగి శీను, శంకర్ ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తొలితరం యోధుడు వడ్డె ఓబన్న అని, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యాధిపతిగా ఆయన చూపిన ధైర్యసాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## ట్రంప్ గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటే, నాటో అంతమయినట్టే: డెన్మార్క్ పీఎం

**పల్లె వెలుగు జనవరి 6**




గ్రీన్‌లాండ్‌పై కన్నేసిన డొనాల్డ్ ట్రంప్20 రోజుల్లో గ్రీన్‌లాండ్ గురించి మాట్లాడదామని వ్యాఖ్యతమ రాజ్యంలోని భూభాగాన్ని ఆక్రమించే హక్కు అమెరికాకు లేదన్న డెన్మార్క్ పీఎంవెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను యూఎస్ డెల్టా ఫోర్సెస్ బంధీ చేసి అమెరికాకు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వారిద్దరూ అమెరికాలోని డిటెన్షన్ సెంటర్ లో ఉన్నారు. వెనెజువెలా తర్వాత ఇప్పుడు గ్రీన్‌లాండ్ పేరు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ "గ్రీన్‌లాండ్ మనకు జాతీయ భద్రత కోసం అవసరం" అని మరోసారి చెప్పారు. "ఇంకో 20 రోజుల్లో గ్రీన్‌లాండ్ గురించి మాట్లాడదాం" అంటూ మరో రచ్చకు శ్రీకారం చుట్టారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# శ్రీశైలం మల్లికార్జున అన్నసత్రంలోని ఐదు మంది సిబ్బందిపై కేసు నమోదు







**-భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమా పాటలతో ఐటమ్ సాంగ్ లతొ నృత్యాలు చేసిన వీడియోలు వైరల్**

పల్లె వెలుగు శ్రీశైలం

శ్రీశైలంలోని మల్లికార్జున అన్నసత్రంలొని ఐదు మంది సిబ్బందిపై పోలీసులు కేసు నమోదు చేశారు భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా పవిత్రమైన పుణ్య క్షేత్రం పరిధిలోని మల్లికార్జున అన్న సత్రంలో ఐటమ్ సాంగ్ లకు డ్యాన్స్ లు వేసి దేవాదాయ ధర్మాదాయ చట్టం ఉల్లంఘించిన మల్లికార్జున సత్రం సిబ్బందిపై చీఫ్ సెక్యూరిటీ ఆఫీషర్ పిర్యాదు చేశారు అయితే విచారణ చేసిన శ్రీశైలం సిఐ గంగనాధ్ బాబు కేసు నమోదు చేశారు డిసెంబర్ 31 అర్ధరాత్రి వింత వైకరి వినూత్న డ్యాన్స్ లతొ సినిమా పాటలతో నిభందనలకు విరుద్దంగా వికృత సేష్టాలతో డ్యాన్స్ లు స్టేప్పులతో ఎంజాయ్ చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి శ్రీశైలం దేవస్థానం పరిధిలో రీల్స్ చేయడం డ్యాన్స్ లు వేయడం చట్టం విరుద్దమని అటువంటి వాటిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఈఓ శ్రీనివాసరావు హెచ్చరించారు దేవాలయాల పరిధిలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు నిర్వహించకుడదనే నిభందనలు సత్రం సిబ్బంది తుంగలో తొక్కి వికృత చేస్టాలతో కూడిన డ్యాన్స్ లు వేస్తూ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు అయితే స్టెప్పులతో డ్యాన్స్ లు వేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి దీనితొ శ్రీశైలం పోలీసులు కేసు నమోదు చేయడంతో మల్లికార్జున సత్రం చైర్మన్ శ్యామ్ స్పందించారు మల్లికార్జున సత్రంలో భక్తుల భక్తి భావాలకు భంగం కలిగించిన సిబ్బందిపై చర్యలు తీసుకున్నామని ఐదు మంది సిబ్బందిని ఈఓ శ్రీనివాసరావు ఆదేశాలతో విచారణ జరిపి విధుల నుంచి వారిని తొలగించినట్లు సత్రం చైర్మన్ శ్యామ్ మీడియాకు వెల్లడించారు.

# రోడ్డుప్రమాద నివారణలో భాగంగా స్పెషల్ డ్రైవ్ అవగాహన నిర్వహించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ భాషా

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం.జావళి ఐపీఎస్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా ఆధ్వర్యంలో నేడు నంద్యాల పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన సుమారు 10 ఆటోలను స్వాధీనం చేసుకొని పలు మోటార్ వెహికల్ పై జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు మోటార్ వాహనాల చట్టం (మోటార్ వెహికల్ యాక్ట్) యొక్క నియమాలు మరియు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. అధిక లోడుతో ప్రయాణికులను చేరవేయరాదని, డ్రైవర్ కు ఇరుపక్కల ప్రయాణికులను కూర్చోబెట్టుకోరాదని తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన





ధ్రువపత్రాలతో పాటు లైసెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పిస్తూ నిబంధనలో ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరిగింది.కావున వాహనాలు నడిపి ప్రతి ఒక్కరూ ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి కలిగి ఉండడంతో పాటు వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. నంద్యాల పట్టణంలో పట్టణంలో క్రమశిక్షణగల ట్రాఫిక్ వాతావరణాన్ని పెంపొందించడం కొరకు ఆటోలను ఆటో స్టాండ్ లలో మాత్రమే పార్కింగ్ చేయాలని, ఓవర్ స్పీడ్ తో ఆటోలు నడిపి ప్రమాదంలో పడరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలియజేశారు. పై ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినమైన జరిమానాలు విధించబడతాయని హెచ్చరిస్తున్నారు.

# కత్తెర పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి

మహానంది, పల్లె వెలుగు

రైతులు మొక్కజొన్నలో కత్తెరపురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ.. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించినప్పుడు ఆకుల పైన రంధ్రాలు కనిపిస్తాయన్నారు. మొవ్వు లోపల పురుగు సంబంధించిన విసర్జన మల పదార్థము కూడా కనిపిస్తూ ఉంటుందన్నారు.నివారణకు మొక్కజొన్న విత్తనానికి ఇమిడా క్లోప్రిడ్ అనే మందుతో ఐదు మిల్లీలీటర్లు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాల తెలిపారు. కత్తెర పురుగు నివారణకు తొలి దశలో విత్తిన ఏడు నుండి పది రోజుల లోపల పురుగు గుడ్లు నివారణకు వేప నూనెను ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేయాలన్నారు. ఎకరాకు





ఐదు చొప్పున లింగాకర్షక బుట్టలు వాడుట ద్వారా పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చు అని,పురుగును గమనించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.వారం రోజులకు తయోడికార్బ్ అనే మందును 1 గ్రాము ఒక లీటర్ నీటికి లేదా స్పైనిటోరం అనే మందును 0.5 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా క్లోరంటినిలిప్రోల్ అనే మందును 0.4 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా స్పైనో సాడ్ అనే మందును 0.3 మి. లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 10 కిలోల తవుడు, రెండు కిలోల బెల్లం , రెండు నుండి మూడు లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టి సుడులలో వేసుకునే ముందు 100 గ్రాముల తయోడీకార్బ్ మందుని కలుపుకొని, విషపు ఏరగా తయారు చేసుకుని మొక్క సుడిల్లో వేయడం ద్వారా పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు అన్నారు.

# 36 వ రోజుకు చేరిన రిలే దీక్షలు

చారకొండ జనవరి 06 పల్లె వెలుగు దినపత్రిక:

చారకొండ మండలం గోకారం- ఎర్రవల్లి రెవెన్యూ శివారులో నిర్మిస్తున్న.. డీఎల్ఐ జలాశయ సామర్థ్యాన్ని తగ్గించాలని స్థానిక ఎన్నికలను బహిష్కరించి భూ నిర్వాసితులు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం 36 వ రోజుకు చేరాయి. జలాశయ నిర్మాణంలో తమ గ్రామం పూర్తిగా ముంపునకు గురవుతుందని, దీంతో తమ బతుకులు రోడ్డున పడతాయని వాపోయారు. తమ సమస్యను ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేసే వరకు దీక్షలు కొనసాగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# ఖరీదైన అబద్ధం ఏసీబీ చిక్కిన కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.!

**అరెస్ట్ భయం చూపి రూ. 30 వేలు వసూలు చేస్తూ పట్టుబడ్డ కిరణ్ కుమార్**
**లేని కేసు ఉన్నట్టు చెప్పి బ్లాక్ మెయిల్..**
**అడ్డంగా బుక్కైన వైనం**
**ఇంటి వద్దే వల పన్ని పట్టుకున్న ఏసీబీ డీఎస్పీ సోమన్న బృందం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



రక్షణ కల్పించాల్సిన పోలీసే.. భక్షకుడిగా మారి సామాన్యుడిని భయపెట్టి లంచం డిమాండ్ చేసిన ఘటన కర్నూలులో సంచలనం సృష్టించింది. కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్.ఐ. కిరణ్ కుమార్, ఒక బాధితుడిని అక్రమంగా భయపెట్టి లంచం తీసుకుంటూ ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) అధికారులకు చిక్కారు.అసలేం జరిగిందంటే?నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన శివనాగిరెడ్డి పై అతని భార్య మహిళా పోలీస్ స్టేషన్‌లో వేధింపుల ఫిర్యాదు చేసింది. ఈ కేసును డీల్ చేస్తున్న ఎస్.ఐ. కిరణ్ కుమార్, శివనాగిరెడ్డిలో భయం పుట్టించేందుకు ఒక భారీ స్కెచ్ వేశారు. శివనాగిరెడ్డిపై కేవలం వేధింపుల కేసు మాత్రమే ఉంటే.. ఏకంగా 'హత్యా యత్నం' (ౠవఎజౙ శీ వీబతీఎవతీ) కేసు నమోదైందని, వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపుతానని అబద్ధం చెప్పి బెదిరించారు.రూ. 30 వేల డీల్.. ఇంటి వద్దే సీన్!అరెస్ట్ నుంచి తప్పించుకోవాలంటే రూ. 30 వేలు లంచం ఇవ్వాలని ఎస్.ఐ. డిమాండ్ చేశారు. నిస్సహాయ స్థితిలో ఉన్న శివనాగిరెడ్డి ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పక్కా వ్యూహంతో ఏసీబీ డీఎస్పీ సోమన్న బృందం నిఘా పెట్టింది. మంగళవారం ఎస్.ఐ. కిరణ్ కుమార్ తన నివాసం వద్ద శివనాగిరెడ్డి నుంచి లంచం డబ్బులు తీసుకుంటుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఖంగుతిన్న ఎస్.ఐ... అరెస్ట్ ఖాయం!నిందితుడి నుంచి రసాయనాలు పూసిన నోట్లను స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు, ఎస్.ఐ. చేతులను పరీక్షించగా పాజిటివ్ అని తేలింది. లేని సెక్షన్లను ఉన్నట్టు చెప్పి, భయపెట్టి వసూళ్లకు పాల్పడటం తీవ్రమైన నేరమని డీఎస్పీ సోమన్న తెలిపారు. ఎస్.ఐ. కిరణ్ కుమార్‌పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడితో కర్నూలు పోలీస్ శాఖలో ఒక్కసారిగా కలకలం రేగింది.ముఖ్య గమనిక: ఏవైనా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 14400 కు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

# ఎస్ ఎస్ ట్యాంకును పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 6 :



నంద్యాల గ్రామీణ నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి మంగళవారం బండి ఆత్మకూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పంపింగ్ కు సంబంధించిన విద్యుత్ మోటార్లను ఆయన పరిశీలించారు. నీటి సరఫరా విషయంపై సంబంధిత సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. నీటి సరఫరా విషయంలో అంతరాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని అక్కడి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. నీటి సరఫరా విషయంలో అంతరాయం ఏర్పడినప్పుడు తమ దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి వెంట అసిస్టెంట్ ఇంజనీరు లక్ష్మీనరసింహాతో పాటు సిబ్బంది ఉన్నారు.

# ఆదోని జిల్లా సాధనకు పద్ధతి ఇవ్వండి

**-ఆదోని జిల్లా సాధన పోరాటానికి మద్దతు కోరుతూ ఆదోని జిల్లా సాధన జేఏసి నాయకులు.**

ఆదోని పల్లె వెలుగు జనవరి 6



నేడు పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ కలవటానికి వారి కార్యాలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే అందుబాటు లేకపోవటంతో ఎమ్మెల్యే కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు నరసింహ చౌదరి కలిసి ఆదోని జిల్లా సాధన వల్ల పత్తికొండ ప్రజలకు కలిగే లాభాలు, ఆదోని ప్రాంత అభివృద్ధి, సమస్యల పరిష్కారం గురించి వివరిస్తూ వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు రఘురామయ్య, అశోకానంద రెడ్డి, నూర్ అహ్మద్, నరేంద్ర యాదవ్, అయ్యాళప్ప, షకీల్, కృష్ణ మూర్తి గౌడ్ పాల్గొన్నారు పత్తికొండ లో ఆదోని జిల్లా సాధన జేఏసి ఏర్పాటు ఉద్యమ నిర్మాణం కోసం పత్తికొండకు చెందిన ప్రముఖులు, పార్టీలు,వ్యాపార, కుల,కార్మిక, రైతు,వృత్తిదారుల వివిధ ప్రజా సంఘాల నాయకులతో, ఉద్యమ కారులతో జనవరి ఏడవతేది బుధవారం రోజు ఉదయం పది గంటలకు పత్తికొండ లోని సాయిబాబా ఆలయం వద్ద ఆదోని జిల్లా సాధన జేఏసి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటం జరుగుతోంది, దీనికి అందరూ ఆహ్వానితులే.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
బుధవారం 07-01-2026

## గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ దే కీలకపాత్ర.. ఎంపీ



**కల్వకుర్తి జనవరి 06 పల్లె వెలుగు దినపత్రిక:**
గ్రామాల అభివృద్ధిలో గ్రామ సర్పంచ్ దే కీలకపాత్ర అని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామ సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం ఎంపీని మంగళవారం కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఆశాదీప్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి రెడ్డి,పిసిసి సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్, ఏం సి డైరెక్టర్ యాట నరసింహ, వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సోదరునికి గిరిజన నేతల ఘన సన్మానం



**వెల్దండ జనవరి 06 పల్లె వెలుగు దినపత్రిక:**
రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డిని మంగళవారం వెల్దండ మండల గిరిజన సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు నర్సింగ్ నాయక్, ఎంజీ కాలనీ తండా సర్పంచ్ రాందాస్ నాయక్, రాహుల్ నాయక్, సుధీర్ నాయక్, నితిన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటాం.. సర్పంచ్



**వెల్దండ జనవరి 06 పల్లె వెలుగు దినపత్రిక:**
వెల్దండ మండల కేంద్రంలో మిరియాల లింగం అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ.. మంగళవారం ఉదయం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీనివాస్ ముదిరాజ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముదిగొండ రమేష్, గుద్దటి కిష్టాల్, శ్రీను, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి రషీద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థికి తీవ్ర గాయాలు

**మహానంది, పల్లె వెలుగు**
మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి విజయ్ కి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల ప్రాంతంలో పరిగెత్తుతూ ఉండగా జారి కిందపడటంతో తలకు కడ్డీలు కుచ్చుకొని గాయాలయ్యాయని సమాచారం. వేంటనే ఉపాధ్యాయులు గాయపడిన విద్యార్థినిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. గోస్పాడు మండలం సాంబవరం గ్రామానికి చెందిన విద్యార్థిగా తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా









**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం డిఐజి , కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.వాహనాల తనిఖీలు...అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.సైబర్ నేరాలపై అవగాహన...ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.రహదారి భద్రత నిబంధనలు...రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు...మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# హెల్త్ క్యాంపును పర్యవేక్షించిన బిజెపి జనసేన నాయకులు.







**ఆదోని పండుగలు**
**జనవరి 6 ఆదోని**
మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు శంకర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ లో పట్టణ పేదరిక నిర్మూలన మరియు మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సఖి సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మెప్మా పిడి శ్రీనివాసులతో కలిసి 35వ మున్సిపల్ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ,జనసేన సీనియర్ నాయకుడు పులిరాజు పర్యవేక్షణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ లలితమ్మ,జనసేన నాయకులు పులిరాజు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పేద బడుగు బలహీన వర్గాల మహిళల ఆరోగ్యాలపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సఖిసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా మంచి కార్యక్రమమని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పొదుపు సంఘాలలో ఉన్న ప్రతి మహిళతో పాటుగా 35సంవత్సరాలు పైబడిన మహిళలంతా ఉపయోగించుకోవాలని సూచించారు.ఎందుకంటే మహిళలకు సంబంధించిన పదహారు రకాల రోగాలకు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల ద్వారా 5లక్షల రూపాయల వరకు కేటాయించి మెరుగైన చికిత్సలు అంద చేయడం జరిగుతుందని, ఇది పేద బడుగు బలహీన వర్గాల మహిళలందరికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మహిళా సాధికారతను తెలియచేస్తున్నదని లలితమ్మ, పులిరాజు తెలిపారు.ఇంత గొప్ప కార్యక్రమాన్ని వ్యహ రచన చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో బిజెపి మహిళా నాయకురాళ్ళు బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలు వినీతాగుప్త , సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలు ఉషారాణి, మార్కెట్ యార్డు డైరెక్టర్ పిఎస్ జయరామ్, వెంకటేష్ మెప్మా ఇంచార్జీ వీరారెడ్డి,మెప్మా టిఎల్ ఎఫ్ ఆర్పీలుసుశీలమ్మ,లీలావతమ్మ మరియు పెద్ద ఎత్తున ఆర్పీలు, మహిళలు పాల్గొనడం జరిగింది.

# బస్ స్టాప్ ఏర్పాటు గురించి మంత్రికి వినతి పత్రం

**వెల్దండ జనవరి 06 పల్లె వెలుగు దినపత్రిక:**
వెల్దండ మండలం లోని రాగాయిపల్లి గేటు వద్ద ఆర్టీసీ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ సామ వెంకటయ్య మంగళవారం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. బస్ స్టాప్ ఏర్పాటు గురించి అచ్చంపేట, కల్వకుర్తి డిపో మేనేజర్లకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామం నుండి మహిళలు, విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు హైదరాబాద్, కల్వకుర్తి ప్రాంతాలకు వెళ్లేవారు బస్ స్టాప్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ గేటు నుండి చౌదర్పల్లి, కుప్పగండ్ల, గోల్లోనిపల్లి, పలుగు తండ, శంకర కొండ తండా.. ఈ 6 గ్రామ పంచాయతీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం మంత్రిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, ఆమనగల్ ఏఎంసీ చైర్మన్ కి యాట నరసింహ, సర్పంచ్లు సామ వెంకటయ్య, జవహర్ లాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండ జ్యోతి జన్మదినం సందర్భంగా ఏరియా ఆసుపత్రి నందు అల్పాహారం పంపిణీ

**జనవరి 06 పల్లె వెలుగు**
ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ సతీమణి రాచకొండ జ్యోతిపుట్టినరోజు సందర్భంగా మంగళవారం నాడు స్థానిక ఏరియా హాస్పిటల్ లో పేషంట్ల సహాయకులకి 200 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఏరియా హాస్పిటల్ లో గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి రోజు ఉదయం ఉచిత అల్పాహారాన్ని దాతల సహకారంతో భానుపురి సేవ బృందం ఆద్వర్యంలో తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి నందు భానుపురి సేవా బృందం శ్రీరంగ0 రాము ఆద్వర్యంలో 100 మంది రోగులకు చపాతిలను పంపిణీ చేశారు. రాచకొండ శ్రీనివాస్ సూర్యాపేట లో వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ సభ్యులుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, గో సేవ లో భాగస్వాములు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, వెంపటి శబరినాథ్, జూలకంటి నాగరాజు, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి యమ సంతోష్ లు పాల్గొన్నారు.



# సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి:

**జనవరి 06 :**




రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతి ద్వారా కమిటీలను నియమించాలని ఆలోచనను విరమించుకొని ప్రజాస్వామ్యహితంగా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన రైతు సంఘ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో శంకర్ రెడ్డి మాట్లాడుతూ నామినేటెడ్ పద్ధతి వలన సహకార సంఘాలు నిర్వీర్యం చెందుతాయనిసహకార వ్యవస్థకే ప్రమాదం ఏర్పడుతుందని రైతులకు సంబంధం లేని వారు కమిటీలలోకి వచ్చి రైతాంగాన్ని ఆదుకోలేని పరిస్థితి ఏర్పడుతుందని దీనివల్ల చిన్న సన్నకారు రైతులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయని పేర్కొన్నారు. యాసంగి సీజన్ ప్రారంభమై నాట్లు కూడా ముగింపు దిశకు వస్తున్నాయని రైతుల ఖర్చులకు ఉపయోగపడే రైతు భరోసా నేటికి విడుదల కానందున రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారం ఆశ్రయించి తీవ్రంగా నష్టపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యాసంగి కారుకు రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేసి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దోపిడి నుండి కాపాడాలని కోరినారు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బోనస్ రైతులు అందరికీ అన్ని రకాల ధాన్యాలకు వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుమేదరమట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శిఎస్ కే సైదా,దుగ్గి బ్రహ్మం, పల్లా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# టి యు జేఏసీ మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం

**ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్**

జనవరి 06 పల్లె వెలుగు




ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 10న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం, తెలుపుతున్నట్లు ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారిక మ్యానిఫెస్టో ప్రకటించి , అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పి ఆచరణలో జాప్యం చేస్తూ, నేటికీ ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి, సీఈవో తాడోజు శ్రీకాంత్ రాజు, ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సాధనలో ఆరాధ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గన్ పార్క్ వరకు 2000 మంది విద్యార్థులతో పాదయాత్ర నిర్వహించి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను చాటి చెప్పారని అన్నారు. తెలంగాణ విద్యార్థి ఘనపరిషత్తు రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పని చేశారని చెప్పారు. ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కాసోజు శ్రీకాంత్ చారి, కొండేటి వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణయ్య వంటి ఎందరికో ఆర్థిక సహాయం చేసిందని తెలిపారు. నేపథ్యం కలిగిన డాక్టర్ వాణి , సీఈఓ తాడోజు శ్రీకాంత్ రాజుల ఆదేశం మేరకు రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు .కార్యక్రమంలో మైనార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్, కె, సయ్యద్, ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు దారా శ్రీనివాస్, దువ్వ గిరి, ధరావత్ శంకర్, ఆరే శేఖర్ రెడ్డి, బద్రి గౌడ్, సిరివెళ్ల శ్రీనివాస్, బుర్రి శరత్, యూసుఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ఓటర్ జాబితాను రూపొందించాలి:

**కలెక్టరేట్ జనవరి 06 పల్లె వెలుగు**





మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటర్ జాబితా పై స్వీకరించిన పిర్యాదులను క్షేత్ర స్థాయి లో పర్యటిస్తూ పరిష్కరించి ఓటర్ జాబితా రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫిరెన్స్ హాల్ లో మంగళవారం గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులతో,మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందితో ఓటర్ జాబితా తయారిపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల, తిరుమలగిరి మున్సిపాలిటీలలోని 141 వార్డులలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించి జనవరి 1 న వార్డుల వారీగా ప్రకటించటం జరిగిందని ఈ ముసాయిదా జాబితాపై ఇప్పటికే సోమవారం రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించామని ,వచ్చినవి వచ్చినట్టుగా పరిష్కరించి ఈనెల 10వ తేదీన మున్సిపాలిటీలలో వార్డుల వారీగా తుది ఓటర్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు.ఓటర్ జాబితాలో నమోదు అయి నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డులో వచ్చే విధంగా, ఓటర్ జాబితాలో వార్డుల విభజన, మ్యాపింగ్ లాంటివి వార్డ్ స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సజావుగా రూపొందిస్తే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అస్కారం ఉంటుందని అన్నారు.అదనపు కలెక్టర్ కె సీతారామరావు మాట్లాడుతూ 1 అక్టోబర్ 2025 నాటి ఓటర్ జాబితాను ఆధారంగా చేసుకొని ముసాయిదా ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించటం జరిగిందని వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి సక్రమంగా ఓటర్ జాబితా తయారు చేయాలని ఆదేశించారు. ఏ.ఎస్.డి (అబ్సెంట్, షిఫ్టింగ్, డెత్)జాబితాను తర్వాత అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి జే పి ప్రతినిధి చల్లమల నరసింహ,హబీద్,బి ఆర్ ఎస్ ప్రతినిధిలవ కుశ, సత్యనారాయణ, సి పి ఎం ప్రతినిది గోపి సూర్యాపేట మున్సిపాల్టీ జాబితా పై అలాగే సైదా నాయక్ హుజూర్నగర్ మున్సిపాలిటీ ముసాయిదా ఓటర్ జాబితా పై పలు అభ్యంతరాలను కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే క్షేత్రస్థాయి పరిశీలన చేసి పరిష్కరించాలని కమిషనర్లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశానికి బి జే పి నుండి హబీద్, సి హెచ్ నరసింహ,కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరావు, సి పి ఐ నుండి బి వెంకటేశ్వర్లు,బి ఎస్ పి నుండి రాంబాబు,బి ఆర్ ఎస్ నుండి సవరాల సత్యనారాయణ, సి పి ఎం నుండి కోట గోపి, వై ఎస్ ఆర్ సి పి నుండి హుజూర్నగర్ నుండి గెల్లి రవి, సైదా నాయక్ మున్సిపల్ కమిషనర్లు హనుమంత రెడ్డి, రెడ్డి అశోక్ రెడ్డి,మున్వర్ ఆలీ, సి సెక్షన్ సూపరిడెంట్ సంతోష్ కుమార్, డి టి వేణు,మున్సిపల్ సిబ్బంది తదితరులు హాజరైనారు.

# శ్రీవాణి టికెట్ల జారీపై టీటీడీ కీలక నిర్ణయం జనవరి 9 నుంచి కొత్త విధానం

**పల్లె వెలుగు**

9రోజూవారీ కరెంట్ బుకింగ్ కింద ఆన్‌లైన్‌లో టికెట్ల కేటాయింపుఅడ్వాన్స్ బుకింగ్, ఎయిర్‌పోర్ట్ కౌంటర్ విధానం యథాతథంనెల రోజుల పాటు ప్రయోగాత్మకంగా కొత్త విధానం అమలుతిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక సమాచారం అందించింది. శ్రీవాణి దర్శన టికెట్ల జారీ విధానంలో ముఖ్యమైన మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. భక్తుల సౌలభ్యం, క్యూలైన్ల నివారణ లక్ష్యంగా ఇప్పటివరకు తిరుమలలో ఆఫ్‌లైన్‌లో జారీ చేస్తున్న శ్రీవాణి టికెట్లను జనవరి 9వ తేదీ నుంచి నిలిపివేస్తున్నట్లు తెలిపింది. వీటికి బదులుగా ఆన్‌లైన్ కరెంట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించింది.ఈ కొత్త విధానం కింద, తిరుమలలో ఆఫ్‌లైన్‌లో ఇచ్చే 800 శ్రీవాణి టికెట్లను ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ పద్ధతిలో మధ్యాహ్నం 2 గంటల వరకు భక్తులు టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్లు పొందిన వారు అదే రోజు సాయంత్రం 4 గంటలకు దర్శనం కోసం తిరుమలలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధార్, మొబైల్ నంబర్ ధృవీకరణ తప్పనిసరి చేశారు. ఒక కుటుంబం నుంచి గరిష్ఠంగా నలుగురికి (1ం3) మాత్రమే బుకింగ్ అవకాశం కల్పించారు.




# వరల్డ్ కప్ గెలిచిన భారత అంధ మహిళల జట్టుకు నీతా అంబానీ భారీ నజరానా




**జనవరి 06 పల్లె వెలుగు**

అంధ మహిళా క్రికెట్ జట్టుకు రిలయన్స్ ఫౌండేషన్ రూ.5 కోట్ల నజరానాటీ20 ప్రపంచకప్ గెలిచినందుకు ఈ ప్రత్యేక సత్కారంముంబైలో 'యునైటెడ్ ఇన్ ట్రయంఫ్' పేరుతో జరిగిన వేడుకఒకే వేదికపై మూడు ప్రపంచకప్ విజేత జట్ల కెప్టెన్లకు గౌరవంరిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ చారిత్రక విజయం సాధించిన భారత అంధ మహిళల క్రికెట్ జట్టుకు భారీ నజరానా ప్రకటించారు. తొలిసారి జరిగిన అంధుల టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకున్న జట్టుకు ఫౌండేషన్ తరఫున రూ.5 కోట్ల ప్రోత్సాహకాన్ని అందజేశారు. వారి అద్భుతమైన స్ఫూర్తిని, పట్టుదలను కొనియాడారు.ముంబైలో 'యునైటెడ్ ఇన్ ట్రయంఫ్' పేరుతో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో నీతా అంబానీ స్వయంగా జట్టుకు రూ.5 కోట్ల చెక్కును అందించారు. ఈ వేదికపై మూడు ప్రపంచకప్ విజేత జట్లను ఒకేచోట సత్కరించడం విశేషం. అంధ మహిళల జట్టు కెప్టెన్ దీపికతో పాటు, టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన పురుషుల జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, వన్డే ప్రపంచకప్ 2025 విజేతగా నిలిచిన మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నీతా అంబానీ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. "నూతన సంవత్సరాన్ని ఒక ప్రత్యేకమైన సందర్భంతో ప్రారంభిస్తున్నాం. మూడు భారత క్రికెట్ జట్లు ఒకే గూటి కిందకు రావడం చాలా ఆనందంగా ఉంది. ప్రతి భారతీయుడి తరఫున వారికి ధన్యవాదాలు తెలుపుతూ, వారి విజయాలను వేడుకగా జరుపుకుంటున్నాం" అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమానికి రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్, క్రికెట్ ఐకాన్ సచిన్ టెండూల్కర్, ఐసీసీ ఛైర్మన్ జై షాతో పాటు పలువురు సినీ, క్రీడా ప్రముఖులు హాజరయ్యారు. తమకు అండగా నిలిచినందుకు నీతా అంబానీకి అంధ మహిళా క్రికెటర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# టిక్కెట్ ధరల పెంపు కోసం హైకోర్టుకు 'రాజాసాబ్', 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాల నిర్మాతలు




**జనవరి 06 పల్లె వెలుగు**

సంక్రాంతి పండుగ సందర్భంగా విడుదల కానున్న ప్రభాస్, చిరంజీవి సినిమాలుటిక్కెట్ ధరల పెంపుతో పాటు అదనపు షోలకు అనుమతి కోసం కోర్టులో పిటిషన్‌బుధవారం విచారణ చేపట్టనున్న హైకోర్టు డివిజన్ బెంచ్‌తెలుగు రాష్ట్రాల్లో టిక్కెట్ ధరల పెంపు, అదనపు షోలకు అనుమతి కోరుతూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభాస్ నటించిన 'రాజాసాబ్', చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రాలు విడుదల కానున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టిక్కెట్ ధరలు పెంచుకోవడానికి అవకాశం కల్పించాలని నిర్మాతలు ఇదివరకే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరారు.టిక్కెట్ ధరలు పెంచకుండా, అదనపు షోలు కల్పించకుండా గతంలో సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టిక్కెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని విజ్ఞప్తి చేశారు.అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరఫు న్యాయవాదులు కోరగా, కోర్టు అందుకు నిరాకరించింది. ఈ పిటిషన్‌లపై హైకోర్టు బుధవారం విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.కాగా, 'రాజాసాబ్' సినిమా జనవరి 9నఅదనపు షోలు కల్పించకుండా గతంలో సింగిల్ బెంచ్ జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకరోజు ముందుగా (జనవరి 8) రాత్రి స్పెషల్ ప్రీమియర్లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4 గంటల షోకు అనుమతి ఇవ్వాలని కోరింది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
బుధవారం 07-01-2026

# ఈనెల 9 నుండి11 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతాను జయప్రదం చేయండి.

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు**

జనవరి 06

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ ఈనెల 9 నుండి11 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 12 సంవత్సరాలుగా అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల, రైతుల, వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి మనుగడకే ప్రమాదం కలిగించే చర్యలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ దేశంలో అనేక సంవత్సరాలుగా పోరాడి కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలకు రద్దు చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు, స్వామినాథన్ సిఫారసులు అమలు చేయకుండా విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి రైతాంగం మెడకు ఉరిపెట్టే విధంగా చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ దేశంలో అనేక సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విబి జి రామ్ జి పేరు మార్చి పోరాడి సాధించిన చట్టాన్ని పథకంలో మార్చిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడంలో అర్థం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




జనవరి 9 నుండి11 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో జీబుజాత నిర్వహిస్తున్నామని ఈ జాతాను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాంబాబు, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

**జనగామలో అభినందన సభలో ఘాటు వ్యాఖ్యలు**

పల్లె వెలుగు జనవరి 5

సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకత్వంపై నిప్పులురైతులు, మహిళలు, నిరుద్యోగుల అంశాలపై ప్రశ్నల వర్షంజనగామ, జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రికి పాలనపై అవగాహన లేదని, నీళ్ల అంశాలపై కూడా స్పష్టత లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గోదావరి, భాక్రా నంగల్ వంటి ప్రాజెక్టులపై అసత్య వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కనిపించడం లేదని, రైతులు యూరియా కోసం చలిలో లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎనకటి రోజులు తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అడ్డగోలుగా మాట్లాడటం తగదని అన్నారు. ఇంటింటికీ నీళ్లు, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కేనని పేర్కొన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదని కేటీఆర్ విమర్శించారు. ఎకరానికి రైతుబంధు, కౌలుదారులకు సాయం, పంట బోనస్, ప్రభుత్వ ఉద్యోగాల హామీలతో ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ఈ హామీలకు కారణంగా రాహుల్ గాంధీ ని కేటీఆర్



విమర్శించారు. మహిళలకు ఆర్థిక భద్రత, బతుకమ్మ చీర, బంగారం వంటి హామీలు అమలు చేయలేదని, ప్రజల మధ్య సీఎం ప్రవర్తన కూడా వివాదాస్పదంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.

# వాహన కాలుష్యంపై కఠిన చర్యలు ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ల విస్తరణ

పల్లె వెలుగు జనవరి 5

15 ఏళ్లు దాటిన వాహనాలకు స్క్రాప్ విధానంగ్రీన్ టాక్స్‌పై కేంద్రం దృష్టికి అంశంహైదరాబాద్, రాష్ట్రంలో వాహన కాలుష్య నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతోందని శాసనసభలో మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో ప్రస్తుతం కోటి 80 లక్షల వాహనాలు ఉండగా, 550 పొల్యూషన్ టెస్టింగ్ స్టేషన్లు పనిచేస్తున్నాయని తెలిపారు. కాలుష్య నియంత్రణను మరింత పకడ్బందీగా అమలు చేయాలనే లక్ష్యంతో మొదటి దశలో 15 ఆటోమేటిక్ వాహన పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 15 సంవత్సరాలు పైబడిన వాహనాలను స్క్రాప్‌కు పంపిస్తున్నామని, ఆర్టీసీతో పాటు ప్రభుత్వ వాహనాలకూ ఇదే విధానం అమలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రయాణికుల ప్రైవేట్ వాహనాలకు గ్రీన్ టాక్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు వల్ల కఠినంగా వ్యవహరించలేకపోతున్నామని, ఈ అంశాన్ని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలకు సంబంధించిన ఈ వెసులుబాటు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్లను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఢిల్లీలో డ్రైవింగ్ లైసెన్సులు మాన్యువల్ జోక్యం లేకుండా అత్యంత కచ్చితత్వంతో జారీ అవుతున్న విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. ఎన్‌ఫోర్స్మెంట్ పెంచేందుకు చెక్‌పోస్టులను ఎత్తివేసి, సారథి, వాహన్ వంటి డిజిటల్ వ్యవస్థల్లో రాష్ట్రాన్ని అనుసంధానం చేస్తున్నట్లు వివరించారు. హైదరాబాద్‌లో వాటర్ ట్యాంక్ వాహనాల నుంచి వెలువడుతున్న పొగలు కాలుష్యానికి కారణమవుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. వాటర్ బోర్డుకు చెందిన వాహనాల ఫిట్నెస్‌పై నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. స్కూల్ బస్సులు, ఐటీ, ఫార్మా కంపెనీల వాహనాలు కూడాప్రయాణికుల ప్రైవేట్ వాహనాలకు గ్రీన్ టాక్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు వల్ల కఠినంగా వ్యవహరించలేకపోతున్నామని, ఈ అంశాన్ని కేంద్ర మంత్రి గడ్కరీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రైవేట్ వాహనాలకు సంబంధించిన ఈ



వెసులుబాటు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. ఆటోమేటిక్ డ్రైవింగ్ టెస్టింగ్ స్టేషన్లను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఢిల్లీలో డ్రైవింగ్ లైసెన్సులు మాన్యువల్ జోక్యం లేకుండా అత్యంత కచ్చితత్వంతో జారీ అవుతున్న విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేస్తామని చెప్పారు. కాలుష్యానికి కారణమైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పీడ్ లిమిట్లు తగ్గించేందుకు కెమెరాల ఏర్పాటు కొనసాగుతోందని తెలిపారు.

# యువగళం స్థూపానికి వినతి పత్రం ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని ఆరు కిలోమీటర్లు పాదయాత్ర







**ఆదోని పల్లె వెలుగు జనవరి 6**

నిరాహార దీక్ష శిబిరం నుండి ప్రారంభమైన పాదయాత్రలో పెద్ద సంఖ్యలో ప్రజలు వివిధ సంఘాల నాయకులు ముఖ్యంగా దివ్యాంగుల సాధికారత ఫోరం డి ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేష్ జేఏసీ నాయకులు పాల్గొన్నారు స్తూపం వద్దకు చేరుకుని జేఏసీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు కమతం వెంకటేష్ మాట్లాడుతూ ఆదోని ప్రాంత సమస్యలను పాదయాత్రలో ప్రత్యక్షంగా చూసిన లోకేష్ ఆదోని జిల్లాను ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరేసినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు అని అన్నారు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ఆదోని జిల్లాగా ప్రకటించకపోవడం అన్యాయమని అన్నారు ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని కోరారు ఆదోని జిల్లాగా కేంద్రంగా ప్రకటిస్తూ తక్షణమే నిర్ణయం తీసుకోవాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఎంత పెద్ద ఉద్యమానికైనా సిద్ధమని తెలియజేశారు జేఏసీ నాయకులు రఘు రమేష్ కృష్ణమూర్తి అశోక్ నంద రెడ్డి కమతం వెంకటేష్ నూర్ అహ్మద్ కోదండ దస్తగిరి నాయుడు కుక్కునూరు వీరేష్ రామలింగ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం: ఏపీ సీఎం చంద్రబాబు




**పల్లె వెలుగు జనవరి 6**

తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమన్న చంద్రబాబుకృష్ణా–గోదావరి నదుల అనుసంధానం చేసి తీరతామని స్పష్టీకరణతెలంగాణ సుప్రీంకోర్టుకు వెళ్లిన వేళ సీఎం కీలక వ్యాఖ్యలుఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల పంపకాల వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సహకారం అవసరమని, ఐక్యంగా ఉంటేనే దేశంలో అగ్రస్థానానికి చేరుకోగలమని ఆయన అన్నారు. సోమవారం గుంటూరులో జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన ప్రసంగించారు. పోలవరం–నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును ఆపాలంటూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా–గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## కాశీ ఎక్స్‌ప్రెస్ కు బాంబు బెదిరింపు




**పల్లె వెలుగు జనవరి 6**
గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి ప్రయాణిస్తున్న రైలుకు బాంబు బెదిరింపు 'మౌ' స్టేషన్‌లో రైలును నిలిపి తనిఖీలు నిర్వహించిన అధికారులుఎలాంటి అనుమానిత వస్తువులు లభ్యం కాలేదని వెల్లడికాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు కాల్ రావడంతో కలకలం రేగింది. గోరఖ్‌పూర్ నుంచి ముంబైకి వెళుతున్న కాశీ ఎక్స్‌ప్రెస్‌లో బాంబు పెట్టినట్లు గుర్తు తెలియని వ్యక్తి పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు రైలును 'మౌ' రైల్వే స్టేషన్‌లో నిలిపి తనిఖీలు చేపట్టారు. అయితే, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై 'మౌ' రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎలమరన్ మాట్లాడుతూ, కాశీ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాంబు బెదిరింపు వచ్చిందని తెలిపారు. రైలు స్టేషన్‌కు చేరుకున్న వెంటనే ప్రయాణికులందరినీ కిందకు దించి, ప్రతి బోగీలో క్షుణ్ణంగా తనిఖీలు చేశామని చెప్పారు. పేలుడు పదార్థాలు ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లభించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈ బెదిరింపు కాల్ ఎక్కడి నుంచి వచ్చిందో విచారణ జరుపుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఉదయం ఫోన్ కాల్ రాగానే 'మౌ' పోలీసులు, జీఆర్పీ, ఆర్పీఎఫ్‌తో కలిసి రైల్వే స్టేషన్‌కు చేరుకుని తనిఖీలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు.

## ఉద్యోగులకు వర్క్ పాలసీని స్ట్రిక్ట్ చేసిన విప్రో




**పల్లె వెలుగు జనవరి 6**
వారానికి 3 రోజులు ఆఫీస్‌కి వెళ్లాల్సిందేనంటున్న విప్రో రోజులో కనీసం 6 గంటలు ఆఫీస్‌లో పని చేయాల్సిందేనని రూల్విప్రో నిర్ణయంపై ఉద్యోగుల్లో మిక్స్‌డ్ రియాక్షన్స్టెక్ కంపెనీలు ఒక్కొక్కటిగా వర్క్ ఫ్రమ్ హోమ్ సడలింపులను తగ్గిస్తూ, ఆఫీస్ అటెండెన్స్‌ను కఠినతరం చేస్తున్నాయి. తాజాగా భారతీయ ఐటీ దిగ్గజం విప్రో కూడా తన హైబ్రిడ్ వర్క్ పాలసీని మరింత స్ట్రిక్ట్ చేసింది. వారానికి 3 రోజులు ఆఫీస్ రావాల్సిందేనని స్పష్టం చేసింది. ఇకపై ఆఫీస్ రోజుల్లో ఉద్యోగులు కనీసం 6 గంటలు ఆఫీస్‌లోనే ఉండాలి (స్వైప్ ఇన్ నుంచి స్వైప్ అవుట్ వరకు). రోజుకు 9 గంటలు పనిచేయాల్సి ఉండగా మిగిలిన 3 గంటల సమయం ఇంటి నుంచి చేసుకోవచ్చు. ఆఫీస్ అటెండెన్స్ రూల్స్ పాటించకపోతే లీవ్స్‌పై ప్రభావం పడుతుందని విప్రో తెలిపింది.ప్రత్యేక పరిస్థితుల్లో (అనారోగ్యం, కుటుంబ సంరక్షణ) ఏడాదికి రిమోట్ వర్క్ డేస్ సౌకర్యం 15 రోజుల నుంచి 12 రోజులకు తగ్గించారు. విప్రో తీసుకున్న నిర్ణయం ఉద్యోగుల్లో మిక్స్‌డ్ రియాక్షన్స్ తెచ్చిపెడుతోంది. కొందరు ఆఫీస్ కల్చర్ మళ్లీ రావడం మంచిదని అంటుంటే, మరికొందరు ట్రాఫిక్, టైం మేనేజ్‌మెంట్ సమస్యలు ఎక్కువవుతాయని ఆందోళన చెందుతున్నారు.

## రేవంత్ రెడ్డిని భార్య గీతమ్మ కట్టేయాలి: కేటీఆర్

**పల్లె వెలుగు జనవరి 6**
కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని ఎద్దేవాసీనియర్లను తొక్కేసి సీఎం అయ్యాడని విమర్శబీఆర్ఎస్ కు కడియం శ్రీహరి ద్రోహం చేశారన్న కేటీఆర్వరంగల్ జిల్లా జనగామలో సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్... అసెంబ్లీలో, బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ తన గన్‌మెన్‌పై కూడా చేయి చేసుకునే స్థాయికి దిగజారారని, ఆయన పరిస్థితి పిచ్చి పట్టినట్లు ఉందని సెటైర్లు వేశారు. రేవంత్ భార్య గీతమ్మ ఆయన్ను కట్టేయాలి, లేకపోతే ఎవరినైనా కరిచే ప్రమాదం ఉందని అన్నారు.సీఎం రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు గోదావరిపై ఉందో, కృష్ణా నదిపై ఉందో... భాక్రానంగల్ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిగ్గులేని మాటలు, రోత చేతలు తప్ప రాష్ట్రానికి ఏమీ చేయలేదని దుయ్యబట్టారు.

## భూమి తమకే దక్కాలంటూ తహసీల్దార్ కార్యాలయం వద్ద నగ్నంగా నిరసన

**పల్లె వెలుగు జనవరి 6**
వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో ఘటనతండ్రికి చెందిన భూమి తమకే రావాలన్న రెండో భార్య కుమారుడుతనకు కూడా రావాలంటూ మూడవ భార్య కూతురు దరఖాస్తుఅధికారులు జాప్యం చేస్తున్నారంటూ రెండో భార్య కుమారుడి ఆందోళనవికారాబాద్ జిల్లా, చౌడాపూర్ మండల కేంద్రంలో ఒక వ్యక్తి తమ తండ్రి భూమి తమకే దక్కాలని, కానీ తమ పేరు మీద విరాసత్ (వారసత్వ హక్కు) చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ తహసీల్దారు కార్యాలయం ఎదుట నగ్న ప్రదర్శనకు దిగాడు. చౌడాపూర్ మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన హన్మయ్య అనే రైతుకు 7.29 ఎకరాల భూమి ఉంది. అతను మూడు సంవత్సరాల క్రితం మరణించాడు.హన్మయ్యకు మొదటి భార్యకు పిల్లలు లేకపోవడంతో ఆమె సోదరి ఈశ్వరమ్మను రెండో వివాహం చేసుకున్నాడు. వారికి నలుగురు సంతానం ఉన్నారు. భూమిని తమకు విరాసత్ చేయాలని కోరుతూ మొదటి భార్య గత నెలలో చౌడాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో స్లాట్ బుక్ చేసుకుంది. అయితే, సరైన పత్రాలు లేవని అధికారులు తిరస్కరించారు.హన్మయ్యకు తాను మూడో భార్య కుమార్తెనని పేర్కొంటూ కావలి యాదమ్మ అనే మహిళ కూడా రెవెన్యూ అధికారులను సంప్రదించింది. ఆ భూమి తనకు చెందాలని ఆమె దరఖాస్తు చేసుకుంది. ఇద్దరు వ్యక్తులు క్లెయిమ్ చేయడంతో అధికారులు ఎవరికీ విరాసత్ చేయలేదు.దీంతో అధికారులు నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ, రెండవ భార్య కుమారుడు సతీశ్ రెవెన్యూ కార్యాలయానికి వచ్చి నగ్నంగా నిరసన వ్యక్తం చేశాడు.




తహసీల్దారు అతనితో మాట్లాడి, విచారణ జరిపి చట్ట ప్రకారం ఎవరు వారసులో వారికి భూమి చెందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో సతీష్ ఆందోళన విరమించాడు.

## కొత్త సేవలు ప్రారంభించిన అమెజాన్ అమెజాన్ పేలో అందుబాటులోకి ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలు8 శాతం

**పల్లె వెలుగు జనవరి 6**
వరకు వార్షిక వడ్డీ పొందే అవకాశంకనీస పెట్టుబడి రూ.1000 మాత్రమే, పూర్తి డిజిటల్ ప్రక్రియమహిళలు, సీనియర్ సిటిజన్లకు అదనపు వడ్డీ ప్రయోజనాలువివిధ బ్యాంకుల వడ్డీలను పోల్చుకునే సౌకర్యంప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్‌కు చెందిన డిజిటల్ పేమెంట్స్ విభాగం అమెజాన్ పే, తన వినియోగదారుల కోసం ఓ కొత్త ఆర్థిక సేవను ప్రారంభించింది. ఇకపై అమెజాన్ పే యాప్ ద్వారానే ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ) చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ ఎఫ్‌డీలపై వార్షికంగా 8 శాతం వరకు వడ్డీని అందిస్తున్నట్లు ప్రకటించింది.ఈ సేవ కోసం శివాలిక్, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, శ్రీరామ్ ఫైనాన్స్ వంటి పలు బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో అమెజాన్ పే భాగస్వామ్యం కుదుర్చుకుంది. వినియోగదారులు కేవలం రూ.1,000 కనీస పెట్టుబడితో ఎఫ్‌డీని ప్రారంభించవచ్చు. ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేకుండా, పూర్తిగా డిజిటల్ పద్ధతిలో వివిధ బ్యాంకుల వడ్డీ రేట్లను పోల్చి చూసుకుని నచ్చినదాన్ని ఎంచుకోవచ్చు. దీనికోసం ప్రత్యేకంగా సేవింగ్స్ ఖాతా తెరవాల్సిన అవసరం లేదు.శ్రీరామ్ ఫైనాన్స్‌లో మహిళా ఇన్వెస్టర్లకు 0.5 శాతం అదనపు వడ్డీ లభించనుండగా, సీనియర్ సిటిజన్లకు అన్ని భాగస్వామ్య సంస్థల నుంచి అదనపు వడ్డీ ప్రయోజనం ఉంటుంది. బ్యాంకుల్లో చేసే ఎఫ్‌డీలకు డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (ఐ×జ+జ) నుంచి రూ.5 లక్షల




వరకు బీమా హామీ ఉంటుందని కంపెనీ స్పష్టం చేసింది.భారత్‌లో ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ సాధనాలకు మంచి ఆదరణ ఉందని, ఈ కొత్త సేవ ద్వారా వినియోగదారులకు మెరుగైన రాబడి, మరిన్ని ఎంపికలు అందిస్తున్నామని అమెజాన్ పే సీఈఓ వికాస్ బన్సాల్ తెలిపారు. యూపీఐ చెల్లింపులు, బిల్ పేమెంట్స్‌తో పాటు ఇప్పుడు పెట్టుబడి సేవలను కూడా జోడించి, అమెజాన్ పే తన ఆర్థిక సేవల పరిధిని మరింత విస్తరించుకుంటోంది.

## టికెట్ల కోసం నా వద్దకు ఎవరూ రావొద్దు: జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు




**పల్లె వెలుగు జనవరి 6**
సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చిన జగ్గారెడ్డిమున్సిపల్ ఎన్నికల ప్రచారాని తనను పిలవొద్దన్న జగ్గారెడ్డిఅధికారంలో ఉన్నామని పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని చూడవద్దని సూచనరానున్న మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ల కోసం తన వద్దకు ఎవరూ రావొద్దని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. సంగారెడ్డిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి పిలవొద్దని స్పష్టం చేశారు.భవిష్యత్తులో ఎమ్మెల్యే కానున్న నిర్మలా జగ్గారెడ్డిని ఈ ఎన్నికల ప్రచారానికి పిలవాలని సూచించారు. జగ్గారెడ్డిని సంగారెడ్డి పట్టణ ప్రజలు విశ్వసిస్తారని ఆయన అన్నారు. ఆమె గెలుపు కోసం చేసే వాగ్దానాలన్నీ తానే నెరవేరుస్తానని భరోసా ఇచ్చారు. తన జీవితంలో తాను పోలీసులను ఎదిరించి రాజకీయం చేశానని గుర్తు చేశారు. పోలీసులను అడ్డుపెట్టుకుని తాను ఎప్పుడూ రాజకీయం చేయలేదని అన్నారు.అధికారంలో ఉన్నామని పోలీసులను అడ్డుపెట్టుకుని గెలవాలని చూడవద్దని అన్నారు. ఈ ఎన్నికల్లో టికెట్ల కోసం గాంధీ భవన్‌కు వెళ్లి పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను కలిసి ఇబ్బంది పెట్టవద్దని అన్నారు. ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఇచ్చే హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వాటిని నెరవేర్చే బాధ్యత తనదేనని అన్నారు. ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను ఓడించాలని చూస్తే వారిపై వేటు ఖాయమని హెచ్చరించారు.

## భారత సైన్యం దెబ్బకు అప్పుడు అమెరికాకు పరుగుపెట్టిన పాకిస్థాన్ 50కి పైగా సమావేశాలు!

**పల్లె వెలుగు జనవరి 6**
ఆపరేషన్ సిందూర్ కోసం అమెరికాతో పాక్ లాబీయింగ్ కోసం ప్రయత్నంప్రభుత్వాధికారులు, చట్ట సభ్యులు, మీడియా సంస్థలతో 50కి పైగా సమావేశాలుభారత సైనిక చర్యను ఆపే లక్ష్యంతో వాషింగ్టన్ జోక్యం కోసం షెహబాజ్ ప్రయత్నంభారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ అమెరికాతో లాబీయింగ్ కోసం ప్రయత్నించింది. ఈ మేరకు 50కి పైగా సమావేశాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. యూఎస్ ఫారిన్ ఏజెంట్స్ రిజిస్ట్రేషన్ యాక్ట్ కింద దాఖలైన పత్రాలను ఉటంకిస్తూ ఓ జాతీయా మీడియా సంస్థ కథనాన్ని ప్రచురించింది.ఆపరేషన్ సిందూర్ సమయంలో అమెరికా ప్రభుత్వాధికారులు, చట్ట సభ్యులు, మీడియా సంస్థలతో పాక్ బృందాలు 50కి పైగా సమావేశాలు జరిపినట్లు సమాచారం. 60 మంది అధికారులు, మధ్యవర్తులకు ఈ-మెయిల్స్, ఫోన్ కాల్స్ చేశాయి. అమెరికా అధికారులతో వ్యక్తిగత సమావేశాలు కూడా నిర్వహించాయి. భారత సైనిక చర్యను ఆపే లక్ష్యంతో వాషింగ్టన్ జోక్యం చేసుకునేందుకు షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించింది.ఆపరేషన్ సిందూర్ సమయంలో జరిగిన ఈ సమావేశాల్లో కశ్మీర్ అంశం, ప్రాంతీయ భద్రత, అరుదైన ఖనిజాలు, ద్వైపాక్షిక సంబంధాల గురించి




కూడా చర్చించినట్లు తెలుస్తోంది. లాబీయింగ్ కోసం ఆ దేశం భారీగా ఖర్చు చేసిందని, ఆపరేషన్ సిందూర్ జరిగిన సమయంలో ఆ మొత్తం భారీగా పెరిగిందని అమెరికాలోని ఓ ప్రముఖ మీడియా సంస్థ పరిశోధనలో తేలినట్లు వెల్లడించింది. ట్రంప్ యంత్రాంగానికి మరింత చేరువయ్యేందుకు దౌత్య, వాణిజ్యపరమైన అంశాల్లో అనుకూల ఫలితాలు పొందేందుకు లాబియింగ్ సంస్థలతో ఒప్పందం కూడా కుదుర్చుకుంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
బుధవారం 07-01-2026

# వెనెజువెలా సంక్షోభం... భారత్‌కు మేలు చేస్తుందంటున్న నిపుణులు!




పల్లె వెలుగు జనవరి 6

వెనెజువెలా సంక్షోభంతో భారత్ ఆయిల్ బిల్లుపై తక్షణ ప్రభావం ఉండదన్న నిపుణులుప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ సరఫరాలు మిగులు స్థాయిలో ఉన్నాయని వెల్లడిఇతర దేశాలతో పోలిస్తే వెనెజువెలా నుంచి భారత్‌కు తక్కువ ధరకే చమురుఅమెరికా జోక్యంతో భవిష్యత్తులో ధరలు తగ్గే అవకాశం ఉందని అంచనాఅమెరికా, వెనెజువెలా మధ్య కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు భారతదేశంపై తక్షణ ప్రభావం చూపబోవని, ప్రస్తుత పరిస్థితుల్లో భారత దేశ చమురు దిగుమతి వ్యయం పెరిగే అవకాశం లేదని మంగళవారం విడుదలైన ఒక నివేదిక స్పష్టం చేసింది. బ్యాంక్ ఆఫ్ బరోడా విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం, ప్రపంచ మార్కెట్‌లో ముడి చమురు సరఫరా అవసరానికి మించి (గ్లట్ మోడ్) ఉండటం, అంతర్జాతీయ ఉత్పత్తిలో వెనెజువెలా వాటా కేవలం 1 శాతం మాత్రమే కావడం ఇందుకు ప్రధాన కారణాలు. అందువల్ల, వెనెజువెలాలో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నా, భారత్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నివేదిక భరోసా ఇచ్చింది.వెనెజువెలాలో నిరూపితమైన చమురు నిల్వలు చాలా ఎక్కువని, ప్రపంచ మొత్తం నిల్వల్లో దాదాపు 19.4 శాతం అక్కడే ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదిక పేర్కొంది. ఈ భారీ నిల్వలను వెలికితీసి, సరఫరా పెంచేందుకు అమెరికా కంపెనీలు రంగంలోకి దిగవచ్చన్న మార్కెట్ అంచనాలతో ఇప్పటికే అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు కొంతమేర తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామం భారత్‌కు మేలు చేసే అంశమని విశ్లేషకులు భావిస్తున్నారు."ప్రస్తుత ప్రపంచ సరఫరా పరిస్థితులు, మిగులు నిల్వలను పరిగణనలోకి తీసుకుంటే, సమీప భవిష్యత్తులో భారత్ ఆయిల్ దిగుమతి బిల్లు పెరిగే ప్రమాదం కనిపించడం లేదు" అని నివేదికలో స్పష్టం చేశారు. ఒకవేళ అమెరికా కంపెనీలు వెనెజువెలాలో ఉత్పత్తిని పెంచితే, అంతర్జాతీయంగా ధరలు మరింత తగ్గి, భారత్ సహా అన్ని దేశాలకూ లబ్ధి చేకూరుతుందని మరో నివేదికలో విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.భారత్-వెనెజువెలా వాణిజ్య సంబంధాలుభారత్, వెనెజువెలా మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 1.9 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇందులో భారత్ నుంచి ఎగుమతులు 217 మిలియన్ డాలర్లు కాగా, దిగుమతులు 1.6 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈ దిగుమతుల్లో పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (ఊూూ) వాటానే అత్యధికం. "భారత్ దిగుమతి చేసుకుంటున్న దేశాలతో పోలిస్తే వెనెజువెలా నుంచి వస్తున్న ముడి చమురు యూనిట్ విలువ తక్కువగా ఉంది. ఇది మన దిగుమతి ఖర్చులను అదుపులో ఉంచడానికి సహాయపడుతుంది" అని బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థికవేత్త దీపాన్విత మజుందార్ వివరించారు.అయితే, గత ఐదేళ్లుగా వెనెజువెలాకు భారత ఎగుమతులు సగటున ఏటా 8.8 శాతం మేర క్షీణిస్తున్నాయి. ఇదే సమయంలో ప్రపంచానికి భారత్ చేస్తున్న మొత్తం ఎగుమతులు 6.9 శాతం వృద్ధి చెందాయి. దీన్నిబట్టి వెనెజువెలాతో వాణిజ్య సంబంధాలు మందగించాయని అర్థమవుతోంది. వెనెజువెలా నుంచి ముడి చమురును అధికంగా ఎగుమతి చేసుకుంటున్న దేశాల్లో అమెరికా మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత చైనా, భారత్ ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొనసాగుతున్న చర్చల్లో చమురు దౌత్యం కీలక పాత్ర పోషిస్తోంది. కాగా, ఈ ప్రాంతంలోని భౌగోళిక రాజకీయ అనిశ్చితి కారణంగా వెనెజువెలాలో భారీ పెట్టుబడులు పెట్టడానికి కంపెనీలు వెనకడుగు వేయవచ్చని, ఇది చమురు ఉత్పత్తి పెంపునకు అడ్డంకిగా మారవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# యూపీలో 'ఎస్ఐఆర్'.. వివిధ కారణాలతో 2.8 కోట్ల ఓట్ల తొలగింపు

పల్లె వెలుగు జనవరి 6

15.44 కోట్ల నుంచి ఎస్ఐఆర్ తర్వాత 12.56 కోట్లకు తగ్గిన ఓటర్లుశాశ్వత వలస, మరణాలు, ఒకటి కంటే ఎక్కువ చోట రిజిస్ట్రేషన్ల ఓటర్ల తొలగింతఅభ్యంతరాలు ఉంటే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా సమర్పించవచ్చన్న అధికారులుఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. మొత్తం 15.44 కోట్ల మంది ఓటర్లలో 2.8 కోట్ల మంది ఓటర్లను తొలగించినట్లు ఈసీ తెలిపింది. శాశ్వతంగా వలసపోయిన వారు, మరణించిన వారు, బహుళ రిజిస్ట్రేషన్లు వంటి కారణాల వల్ల ఈ తొలగింపులు జరిగాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ప్రస్తుతం 12.55 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితాలో కొనసాగించినట్లు ఆయన వెల్లడించారు.తొలగించిన 2.89 కోట్ల మందిలో 46 లక్షల మంది మరణించారని, 2.17 కోట్ల మంది ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లారని, 25.47 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువచోట్ల ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు ఉత్తరప్రదేశ్‌లో 15.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వివిధ కారణాల వల్ల ఓటర్ల తొలగింపుల అనంతరం ఆ సంఖ్య 12.56 కోట్లకు తగ్గింది. ఓటర్లు తమ పేరు ముసాయిదా జాబితాలో ఉందో లేదో యాప్ ద్వారా లేదా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల్లో అభ్యంతరాలను ఓటర్ల పేర్లను జాబితాలో కొనసాగించినట్లు ఆయన వెల్లడించారు.తొలగించిన




2.89 కోట్ల మందిలో 46 లక్షల మంది మరణించారని, 2.17 కోట్ల మంది ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లారని, 25.47 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువచోట్ల ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు ఉత్తరప్రదేశ్‌లో 15.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వివిధ కారణాల వల్ల ఓటర్ల తొలగింపుల అనంతరం ఆ సంఖ్య 12.56 కోట్లకు తగ్గింది. ఓటర్లు తమ పేరు ముసాయిదాస్వీకరిస్తామని, వాటిని పరిష్కరించిన తర్వాత తుది జాబితాను మార్చి 6న విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

# పాకిస్థాన్‌కు గుడ్ బై చెప్పిన అంతర్జాతీయ టెలికాం దిగ్గజం

పల్లె వెలుగు జనవరి 6

ఆర్థిక సంక్షోభంతో పాకిస్థాన్‌ను వీడుతున్న విదేశీ కంపెనీలుతన వ్యాపారాన్ని పూర్తిగా ముగించుకున్న నార్వే టెలికాం సంస్థ టెలినార్పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ కంపెనీకి టెలినార్ పాక్‌ను విక్రయంటెలినార్‌తో పాటు షెల్, టోటల్ ఎనర్జీస్, అల్ థానీ గ్రూప్ కూడా నిష్క్రమణబకాయిలు చెల్లించకపోవడమే కంపెనీల నిష్క్రమణకు ప్రధాన కారణంతీవ్ర ఆర్థిక, రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్‌కు విదేశీ కంపెనీలు ఒక్కొక్కటిగా గుడ్ బై చెబుతున్నాయి. తాజాగా, నార్వేకు చెందిన టెలికాం దిగ్గజం టెలినార్ గ్రూప్.. పాకిస్థాన్‌లోని తన వ్యాపారాన్ని పూర్తిగా ముగించుకుని ఆ దేశం నుంచి వైదొలగింది. టెలినార్ పాకిస్థాన్‌ను స్థానిక పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్ కంపెనీ లిమిటెడ్ (ఊజూ)కు విక్రయించే ప్రక్రియ పూర్తయినట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది.2023 డిసెంబర్‌లో ప్రకటించిన ఈ డీల్ విలువ 5.3 బిలియన్ నార్వేజియన్ క్రోనర్ గా ఉందని టెలినార్ తన ప్రకటనలో పేర్కొంది. పాకిస్థాన్‌లో వ్యాపార వాతావరణం అత్యంత క్లిష్టంగా మారడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఇటీవల కాలంలో పాకిస్థాన్ నుంచి వైదొలగిన కంపెనీల జాబితాలో టెలినార్ కూడా చేరింది. అంతకుముందు ఖతార్‌కు చెందిన అల్ థానీ గ్రూప్, షెల్ పెట్రోలియం, ఫ్రెంచ్ ఆయిల్ దిగ్గజం టోటల్ ఎనర్జీస్ వంటి సంస్థలు కూడా పాక్‌ను వీడాయి. ప్రభుత్వం బకాయిలు సకాలంలో చెల్లించకపోవడం, పాకిస్థానీ రూపాయి విలువ పడిపోవడం వంటి కారణాలతో ఈ కంపెనీలు తమ కార్యకలాపాలను నిలిపివేస్తున్నాయి.చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (జూజుజ)లో కీలకమైన పోర్ట్ ఖాసిం పవర్ ప్రాజెక్టు నుంచి అల్ థానీ గ్రూప్ తన వాటాను ఉపసంహరించుకుంది. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 288 మిలియన్ల బకాయిలు పేరుకుపోవడమే దీనికి కారణమని యూకేకు చెందిన ఏషియన్ లైట్ వార్తాపత్రిక కథనం వెల్లడించింది. ఈ వరుస పరిణామాలు పాక్ ఆర్థిక వ్యవస్థను మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి.




## బిజినెస్

### నరేంద్రుని పాలనా శైలి మారేనా?




నరేంద్ర మోదీ పాలనా శైలిలో ప్రతీకాత్మక సంయమనం చోటు చేసుకోవాలని నేను ఆశిస్తున్నాను; పార్లమెంటులో చర్చలకు మరింత సమయాన్ని కేటాయించి అవి సమగ్రంగా జరిగేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షాల ప్రభుత్వాలు అధికారంలో..నరేంద్ర మోదీ పాలనా శైలిలో ప్రతీకాత్మక సంయమనం చోటు చేసుకోవాలని నేను ఆశిస్తున్నాను; పార్లమెంటులో చర్చలకు మరింత సమయాన్ని కేటాయించి అవి సమగ్రంగా జరిగేందుకు అవకాశమివ్వాలని కోరుతున్నాను. ప్రతిపక్షాల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్ల విధుల నిర్వహణ రాజ్యాంగబద్ధంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రధాని మోదీతో సహ సీనియర్ మంత్రులు మన తోటి భారతీయ పౌరులు అయిన ముస్లింలను అనుక్షణం తెగనాడే అలవాటుకు స్వస్తి చెప్పి తీరాలి.సరిగ్గా ఏడాది క్రితం (జూలై 1, 2023) ఇదే కాలమ్‌లో భారత ప్రజాస్వామ్య నవీకరణ గురించి నా భావాలు, ఆలోచనలు, ఆకాంక్షల గురించి తెలియజేస్తూ తదుపరి (2024) సార్వత్రిక ఎన్నికల విషయమై ఒక ఆశను వెల్లడించాను. 'ఏ ఒక్క పార్టీ లోక్‌సభలో మెజారిటీ సీట్లు పొంద కూడదు. ఏకైక పెద్ద పక్షంగా ఆవిర్భవించిన పార్టీకి సైతం కనీస మెజారిటీ (272) కంటే తక్కువ సీట్లు రావాలి' నా యీ చిన్న ఆశ గురించి ఒకటి రెండు ఆసక్తికరమైన విషయాలను తెలియజేసేందుకు కుతూహల పడుతున్నాను. మన ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాభావికంగా నిరంకుశవాది. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలకులకు ఇటువంటి ప్రవృత్తి ఉండడం ఎంతమాత్రం తగదు. సార్వత్రక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు గణనీయమైన మెజారిటీతో గెలుపొందడంతో ఆయనలో నియంతృత్వ ధోరణులు మరింతగా పెరిగాయి. 18వ లోక్‌సభలో ఏ పార్టీకి కనీస మెజారిటీ ఉండకూడదన్న ఆశ నెరవేరడమనేది జూలై 2023లోను, ఆ తరువాత అనేక నెలల తరబడి కూడా అసాధ్యంగా కనిపించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో 'ఫారిన్ ఎఫైర్స్' అన్న జర్నల్‌లో ప్రధాని మోదీ విధానాలను తీవ్రంగా విమర్శిస్తూ రాసిన ఒక వ్యాసంలో 'మోదీని, ఆయన పార్టీ బీజేపీని అధికారం నుంచి దించివేసేందుకు ఇండియా కూటమి చాలా చాలా కష్టపడవలసి ఉన్నది. మహా అయితే పార్లమెంటులో వారి మెజారిటీని దెబ్బతీయడం మాత్రమే ప్రతిపక్ష కూటమి చేయగలుగుతుంది' అని వ్యాఖ్యానించాను.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఅదే నెలలో ఒక మిత్రుడు నాకు రాసిన ఒక లేఖలో 'బీజేపీని ప్రతిపక్షం దెబ్బతీయడమేకాదు, పార్లమెంటులో ఆ పార్టీ మెజారిటీని కూలదోస్తుంది' అని పేర్కొన్నాడు. జర్నలిస్టు అనీల్ మహేశ్వరి ఆ మిత్రుడు. ఉత్తర భారతావని రాజకీయాల గురించి బాగా లోతైన అవగాహన ఉన్న పాత్రికేయుడు. హిందీ రాష్ట్రాలలో దశాబ్దాలుగా పాత్రికేయుడుగా పనిచేసిన అనుభవంతో వర్తమాన భారత చరిత్రపై ఆయన పలు పుస్తకాలు రాశారు. 'ది పవర్ ఆఫ్ ది బ్యాలెట్' అన్న సుప్రసిద్ధ గ్రంథానికి ఆయన సహ రచయిత. 'మీ భయాలు నిరాధారమైనవి. వామపక్షాలు, ఉదారవాదులు సైతం వాస్తవ పరిస్థితులను గుర్తించడంలో విఫలమవుతున్నారు. రాబోయే సార్వత్రక ఎన్నికలలో బీజేపీకి ఇంచుమించు 230 సీట్లు మత్రమే రావచ్చు' అని కూడా ఆయన పేర్కొన్నారు. మార్చి 18న నాకు పంపిన ఒక ఈమెయిల్‌లో మహేశ్వరి ఇలా పేర్కొన్నారు: 'బీజేపీకి 230 సీట్లు మాత్రమే రాగలవని మరో మారు చెప్పుతున్నాను. ఉత్తరప్రదేశ్‌లోని 80 సీట్లలో ఆ పార్టీకి 30 మాత్రమే దక్కుతాయి. ఓటర్లలో ఆ పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తి ఉన్నది రాహుల్‌గాంధీ నాయకత్వ దక్షత పట్ల నాకు సందేహాలు ఉన్నప్పటికీ బీజేపీయేతర పార్టీ నాయకులలో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటున్న ఏకైక నేత ఆయనేనని చెప్పి తీరాలి'. సార్వత్రక ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవడానికి నెల రోజులు ముందే అనీల్ మహేశ్వరి ఈ విషయాలను పేర్కొన్నారు. రెండు దశల పోలింగ్ పూర్తయిన తరువాత, బీజేపీ మంచి మెజారిటీతో మళ్లీ అధికారానికి వస్తుందని వివిధ ఒపీనియన్ పోల్స్‌లో వెల్లడయిన విషయం పట్ల పలువురు వ్యాఖ్యాతలు సంశయాన్ని వ్యక్తం చేశారు. పోల్‌స్టర్స్ పూర్తిగా పొరపడ్డారని కూడా కొంతమంది స్పష్టంగా అభిప్రాయడ్డారు. దేశ వ్యాప్తంగా ప్రచలితంగా ఉన్న ఒక అభిప్రాయానికి విరుద్ధమైన అభిప్రాయాన్ని ఘంటాపథంగా వ్యక్తం చేసిన నిశిత పరిశీలకుడు అనీల్ మహేశ్వరి. బీజేపీకి మెజారిటీ రాదని ముందే గ్రహించిన ప్రతిభావంతుడు. ఆయన దూర దృష్టి బహుదా అభినందనీయమైనది.

## ఆరోగ్యం........

### మునగాకు మరువద్దు.




-మరిన్ని కనుగొనండిబిజినెస్ న్యూస్రాజకీయ విశ్లేషణ కోర్సులు వార్తా సేవలుక్రీడా ఉత్పత్తులుతెలుగు పుస్తకాలుఫీచర్స్ ఆర్టికల్స్ఫోటో గ్యాలరీస్థానిక వ్యాపార డైరెక్టరీఆరోగ్య చిట్కాలుచుక్కకూర, మెంతికూర, తోటకూర, పాలకూర వంటివి ఏదో ఒక రూపంలో తరచూ తింటూనే ఉంటాం. కానీ మునగాకును పెద్దగా పట్టించుకోము.

నిజానికి ఇది పోషకాల గని. ఔషధాల నిధి. బలాన్నిస్తుంది, నోగనిరోధక శక్తిని పెంచుతుంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com